TIMES OF VARTHA (11-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/11/2024 6:37 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | బుధవారం, 11- సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 43 | పేజీలు 10 | వెల : 6/-


## పీఏసీ చైర్మన్..

# ప్రతిపక్ష ఎమ్మెల్యేనే

**ఈ విషయం అరికెపూడి గాంధీ స్వయంగా చెప్పారు**

**ఎమ్మెల్యేల అనర్హత అంశం కోర్టు పరిధిలో ఉంది: శ్రీధర్‌బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రతిపక్ష ఎమ్మెల్యేనే పీఏసీ చైర్మన్‌ను చేశారని శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అసెంబ్లీ నిబంధనలు, సంప్రదా యాలను అనుసరించి స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తాము నమ్ముతున్నామని తెలిపారు. తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనేనని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిశాననీ అరికెపూడి గాంధీ స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎసలో బేధాభిప్రాయాలుం టే, కేసీఆర్‌కు, పీఏసీ చైర్మన్‌కు పొసగకపోతే తామేం చేస్తామని ప్రశ్నించారు. శాసనసభలో బీఆర్ఎసకు ఉన్న సంఖ్యాబలం ప్రకారం ఆ పార్టీ నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలకు అవకాశం ఉందని రూల్‌బుక్ స్పష్టం చేస్తోందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు వ్యవస్థలను కాలరాసింది, ఫిరాయింపులను ప్రోత్సహించిందీ బీఆర్ఎస్సేనని అన్నారు. ఆ పార్టీ నేతలు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. మంగళవారం సీఎల్పీ మీడియా హాల్లో శ్రీధర్‌బాబు విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తి, అసెంబ్లీ నిబంధనలు, సంప్రదాయాలను దృష్టిలో పెట్టుకునే శాసనసభ స్పీకర్, మండలి చైర్మన్ వ్యవహరిస్తారని తెలిపారు. సభాపతిని అవమానించేలా ప్రతిపక్షాలు మా ట్లాడటం



సరికాదని హితవు పలికారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పీఏసీ చైర్మన్ పదవిని ఎవరికి ఇచ్చారో, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆ పార్టీలో ఎలా చేర్చుకున్నారో అందరూ చూశారన్నారు. ఎమ్మెల్యేల అనర్హత అంశం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉందని, దీనిపై తాము స్పందించబోమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగు వారాల్లో ప్రక్రియ మొదలు పెట్టాలని మాత్రమే కోర్టు చెప్పిందని, నిర్ణయం తీసుకొమ్మని కాదని పేర్కొన్నారు.

మిగతా 10లో..

# అప్పులను పునర్వ్యవస్థీకరించాలి

- చెల్లింపు గడువు కాలాన్ని పెంచుకునేలా..
- వడ్డీలు తగ్గించుకునేలా రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి
- 16వ ఆర్థిక సంఘానికి రాష్ట్ర ప్రభుత్వ వినతి
- పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50 శాతానికి పెంచండి
- జీఎస్‌డీపీ ఆధారంగా వాటాను నిర్ధారించండి
- తలసరి ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవద్దు
- వాటా నిర్ధారణలో జీఎస్‌డీపీకి 50 వెయిటేజీ కావాలి
- సీఎస్ఎస్‌ల రూపకల్పన బాధ్యతలను రాష్ట్రాలకివ్వండి
- ఆర్థిక సంఘంతో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల భేటీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత బీఆర్ఎస్ సర్కారు పదేండ్ల కాలంలో లెక్కకు మిక్కి లిగా చేసిన అప్పులు ఇప్పుడు తమ ప్రభుత్వానికి అతి పెద్ద సవాల్‌గా మారాయని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని తీర్చ టమే తమ ముందున్న లక్ష్య మని చెప్పారు. ఈ క్రమంలో అప్పుల్ని పునర్ వ్యవస్థీకరిం చాల (రీ-స్ట్రక్చర్)ని పదహారో ఆర్థిక సంఘాన్ని ఆయన కోరారు. ఇందుకోసం తగిన మద్దతును ఇవ్వాలనీ, ఇతోధికంగా ఆర్థిక సాయం చేయాలని ఆ సంఘానికి విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం పదహారో ఆర్థిక సంఘం ప్రతినిధి బృందం హైదరాబాద్‌కు విచ్చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం బేగంపేటలోని ప్రజా భవన్‌లో ఆ సంఘం చైర్మెన్ డాక్టర్ అరవింద్ పనగారియా, ఇతర ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలంగాణ దేశంలోనే యంగెస్ట్ స్టేటని చెప్పారు. అందువల్ల రాష్ట్రాన్ని 'ది ఫ్యూచర్ స్టేట్'గా పిలుస్తున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణ వేగంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని నొక్కి చెప్పారు. మన దేశాభివృద్ధిలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. బలమైన పునాదులు, చక్కటి ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ ఆర్థికంగా తెలంగాణ అనేక సవా ళ్లను ఎదుర్కొంటోందని వాపోయారు. భారీ రుణభారం రాష్ట్రా నికి సవాల్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ అప్పుల భారం రూ.6.85 లక్షల కోట్లకు చేరుకుందని వివరించారు. ఇందులో బడ్జెట్ రుణాలతో పాటు ఆఫ్-బడ్జెట్ రుణాలు కూడా ఉన్నాయని గుర్తు చేశారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం భారీగా అప్పులు తెచ్చిందన్నారు.

మిగతా 10లో..



## ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనాలపై ఆంక్షలు

- అనుమతి లేదంటూ ఫ్లెక్సీలు
- గ్రిల్స్‌కు ఇనుప కంచె ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌లో వినాయక నిమజ్జనాలపై పోలీసులు ఆంక్షలు విధించారు. హైకోర్టు ఆదేశాల మేరకు నిమజ్జనాలకు అనుమతి లేదంటూ మంగళవారం జీహెచ్ఎంసీ, హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా భారీ ఎత్తున ట్యాంక్ బండ్‌పై గ్రిల్స్‌కు ఇనుప కంచె అమర్చారు. అయితే, పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ మరోవైపు పీవీ, ఎన్టీఆర్ మార్గ్ వైపున భారీ క్రేన్లు ఏర్పాటు చేసివినాయక నిమజ్జన ప్రక్రియను కొనసాగిస్తుండటం గమనార్హం. ట్యాంక్ బండ్‌లో వినాయక విగ్రహాల నిమజ్జనంపై హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. ట్యాంక్ బండ్‌లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయకుండా చూడాలని జీహెచ్ ఎంసీ, నగర పోలీస్ కమిషనర్, హెచ్ఎండీఏను ఆదేశించింది. అయినప్పటికీ ప్రతి ఏటా వేలాది విగ్రహాల నిమజ్జనం ట్యాంక్ బండ్‌లో జరుగుతూనే ఉంది.

## 3 నెలల్లో బిసి కులగణన పూర్తి చేసి నివేదిక ఇవ్వండి : హైకోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బ్యాక్ వర్డ్ క్లాస్ కుల గణనై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లో బిసి కుల గణన చేపట్టి నివేదిక ఇవ్వాలంది. బిసి కులగణన చేపట్టాలని బిసి సంఘం నేత ఎర్ర సత్యనారాయణ 2019లో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్ ను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. బిసి కులగణనపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని పిటిషనర్ తరఫున న్యాయవాది నాగుల శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. అయితే కులగణన చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. బిసి కులగణన మూడు నెలల్లో పూర్తి చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. అంతేకాక పిటిషన్ పై విచారణ ముగిసినట్లు ప్రకటించింది.

## పోచంపల్లి హ్యాండ్లూం పార్క్.. వైఎస్ఆర్ ప్రారంభం..

# రేవంత్ రెడ్డి తరలింపునకు యత్నాలు?

- 2008 లో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ పోచంపల్లి పార్క్ ప్రారంభం
- నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముచ్చింతలకు తరలించేందుకు యత్నాలు??
- పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ ఫ్యాబ్రిక్స్, డిజైనింగ్, కలరింగ్ వస్త్రాలు తయారీలో దేశంలోనే నెంబర్ వన్
- జీవో 11 లో పేర్కొన్న విధంగా అన్ని వసతులు కలిగి ఉన్న పోచంపల్లి పార్క్ లోనే ఐఐహెచ్ టీని ప్రారంభించాలి
- పోచంపల్లి పార్క్ ను సాకులు చూపి తరలిస్తే ఉధృతంగా ఉద్యమాలు నిర్వహిస్తాం బిఆర్ఎస్ ఎమ్మెల్యేల హెచ్చరిక?
- ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులు జిల్లా నుండి తరలిపోతుంటే కోమటిరెడ్డి బ్రదర్స్, ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం ఎందుకు నోరు విప్పారు?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా లో కలిగిఉన్న చేనేత కార్మికుల తలరాతలను మార్చి, ఆర్థికాభివృద్ధి పరిచి వారి బ్రతుకులను మార్చేయాలన్న ధ్యేయంతో 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అప్పటి కేంద్ర మంత్రి శంకర్‌సింగ్ వాంగేలాతో కలిసి పోచపల్లి మండలానికి 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కనుముక్కల గ్రామంలో అట్టహాసంగా పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించారు. ఈ హ్యాండ్లూమ్ పార్క్ దేశంలోనే మొట్టమొదటి ఇక్కత్ పార్క్‌గా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ అభివర్ణించారు. ఈ పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ ను కే అంజయ్య అను అతను కొంతమంది ప్రమోటర్లు కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వల ఆర్థిక సహాయంతో 26 ఎకరాల వైశాల్యంలో పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కులో అధునాతన భవనాలను నిర్మించి నూతన టెక్నాలజీ పరిజ్ఞానం కలిగిన 500 టెక్స్ టైల్ లూమ్స్ లను ఏర్పాటు చేశారు. పోచంపల్లి మండలంలోనీ 22 గ్రామాలలో చీరలు, దేశవ్యాప్తంగా ప్రజాధారణ కలిగిన వస్త్రాలను నేయడం, ఇక్కత్ డిజైన్ లో అనుభవం కలిగిన నేతన్నలను ఎంపిక చేసుకున్నారు. అంతేగాక మండలంలోని వివిధ ప్రాంతాల్లో కలిగి ఉన్న పదివేల నేతన్నల కుటుంబాలను ఆదుకోవాలనే ప్రయత్నంలో భాగంగా కనుముక్కల గ్రామంలో



పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్



(ఫైల్)

పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కాలానుగుణంగా చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న నేతన్నల కుటుంబాలకు పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ ద్వారా అనేక రకాలుగా అప్పట్లో ప్రయోజనం చేకూరింది. అంతేగాక పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ లో నైపుణ్యం కలిగిన వారికి శిక్షణ ఇవ్వడంతో టెక్స్టైల్స్ విద్య, టెక్నికల్ డిజైనింగ్, అధునాతన డిజైన్లు ప్రపంచ మార్కెటింగ్ లో పేరు ప్రఖ్యాతలు పొందడం వంటి విషయాలలో శిక్షణ ఇచ్చారు. అంతేగాక వివిధ దేశాల నుండి పోచంపల్లి టెక్స్టైల్ పార్కు సందర్శన కోసం వస్తున్న వారు చేస్తున్న సూచనలకనుగుణంగా డయింగ్, ప్రింటింగ్ పలు రకాల వస్త్రాలు నేయడంలో సాంకేతిక పరిజ్ఞానం కూడిన శిక్షణ ఇవ్వడంతో వారు సిద్ధంచేసే చేనేత వస్త్రాలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచినవి. ఫ్యాషన్, ఫ్యాబ్రిక్స్, డిజైనింగ్,కలరింగ్ వస్త్రాలు దేశంలోనే గాక విదేశాలలో పోచంపల్లి పేరు ప్రఖ్యాతిగాంచింది. అంతేగాక భారత దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నిర్వహించే ఫ్యాషన్ డిజైనింగ్ కార్యక్రమాలలో పోచంపల్లి హ్యాండ్లూమ్ వస్త్రాలు



అమెరికాలో సైతం పేరు ప్రఖ్యాతలు పొందాయి. కాలానగుణంగా తదనంతరం వచ్చిన ప్రభుత్వాలు పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ అభివృద్ధిలో పాలు పంచుకోక పోయినప్పటికీ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఈ హ్యాండ్లూమ్ పార్క్ కు చెందిన 26 ఎకరాలలో విస్తరించి ఉన్న భవనాల సముదాయాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం లేక నెంబర్ ఆర్ సి.22/03/2022 డి సి హెచ్ ఎల్ తేది. జనవరి 3 2024న కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోని డెవలప్మెంట్ కమిషనర్ ఫర్ హ్యాండ్లూమ్స్ ఆఫ్ టెక్స్టైల్ న్యూఢిల్లీ వారు అనుమతిస్తూ లేఖ పంపింది. అంతకన్నా ముందు ఇండస్ట్రీస్ మరియు కామర్స్ టెక్స్టైల్స్ తెలంగాణ శాఖ వారు కనుముక్కల లోని పోచంపల్లి టెక్స్టైల్స్ పార్క్ కలిగివున్న 26 ఎకరాలలో కలిగి ఉన్న భవనాల సముదాయాన్ని పరిశీలించింది. యుద్ధ ప్రాతిపదికన ఐఐ హెచ్ టి ని ఏర్పాటు చేసి విద్యార్థులతో క్లాసులు నిర్వహించేందుకు కావలసిన వసతులు కలిగి ఉన్నయా లేవా అన్న విషయంపై సంబంధిత అధికారులు పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వానికి గతంలో నివేదిక అందచేసిన విషయం తెలిసిందే. యుద్ధ ప్రాతిపదికన ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి అందులో డిప్లమా ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీ అండర్ ద అకాడమిక్ కంట్రోల్ ఆఫ్ డెవలప్మెంట్ కమిషనర్ ఫర్ హ్యాండ్లూమ్ న్యూఢిల్లీ మరియు మూడు సంవత్సరాల కాల వ్యవధి కలిగి ఉన్న డిప్లమా ప్రోగ్రామ్స్ ఇన్ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీ లో ప్రతి సంవత్సరం 60 మంది విద్యార్థులతో నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన వివరాల ప్రకారం ఫస్ట్ బ్యాచ్ 15 సెప్టెంబర్ 2024 లో ప్రారంభించాల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొనబడింది. అందుకు కావలసిన సిబ్బందిని కూడా నియమించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఐ ఐ హెచ్ టీ ఎగ్జిక్యూటివ్ కమిటీనీ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక ప్రభుత్వం ఈ ఇండియన్ ఇన్స్టిట్యూ ట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలో గతంలో ఏర్పాటు చేసిన పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్‌లో కలిగి ఉన్న 26 ఎకరాల భవనాల సముదాయాలు తెలంగాణ స్టేట్ అఫ్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ హైదరాబాద్ వారు కలిగి ఉన్న స్థలంలోనే శాశ్వత ప్రాథమిక ఏర్పాటు చేసేందుకు అనుమతిస్తూనే మరోవైపు తాత్కాలికంగాఈ ఐఐ హెచ్ టి ని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ నాంపల్లిలో ఏర్పాటు చేసినందుకు అనుమతిస్తూ తేదీ 2 ఆగస్టు 2024న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని నాంపల్లి లలితకళా తోరణంలో జరిగిన ఐఐహెచ్‌టీ ప్రారంభ సభలో మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయాన్ని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచింతలలో ఏర్పాటు

మిగతా 10లో..



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-09-2024


## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చింతకాని



### ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

చింతకాని మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరి కూటి సుబ్బారావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతకాని ఆకస్మికంగా తనిఖీ చేసినారు. మండలంలోని జ్వరాలు అదుపులో ఉన్నాయా హాస్పటల్లోని ల్యాబ్ ఫార్మసీ ని కలియతిరిగారు .అదేవిధంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది అందరూ సమయ పాలన పాటించవలెనని చెప్పినారు. లేకపోయినచో కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినారు.

# మున్నేరు బీభత్సానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందా

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

ఖమ్మం నగరాన్ని ముంచెత్తిన మున్నేరు వరద అటు పాలకులకు, ఇటు ప్రజలకు ఎన్నో పాఠాలను చెప్పింది. ఒక్క రోజులో 20 వేల మందిని నిరాశ్రయులను చేసి, రూ.200 కోట్ల నష్టాన్ని మిగిల్చింది. వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు నిలువెల్లా వణికించింది. దిద్దుబాటు చర్యలు తీసుకోకుంటే ఖమ్మం నగర మనుగడకు ముప్పు తప్పదనే హెచ్చరికను జారీ చేసింది. మున్నేరు వరద బీభత్సం కేవలం ప్రకృతి విపత్తు మాత్రమే కాదు, అది స్వయంకృతం కూడా. చెరువులు, కుంటలు, ఏర్లను కబ్జా చేసి వాటిల్లో ఇండ్లు కట్టుకోవడం, ఆనక వర్షాకాలంలో అవి మునకకు గురైన తర్వాత గగ్గోలు పెట్టడం, సహాయక చర్యల పేరుతో ప్రభుత్వాలు కోట్లు వెదజల్లడం కొన్నేళ్లుగా రొటీన్ ప్రక్రియగా మారిపోయింది. హైదరాబాద్‌లో 'హైడ్రా' ఏర్పాటైన తర్వాత జలవనరుల ఆక్రమణల బాగోతాలు ఇంకా స్పష్టంగా బయటపడుతున్నాయి. ఖమ్మంలో మున్నేరుదీ ఇదే పరిస్థితి. ఇది నదిని పోలిన వాగు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 16 మండలాల్లో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6 మండలాల్లో ఇది విస్తరించి ఉంది. ఖమ్మంలో చినుకు పడకున్నా, ఎగువన ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు కురిస్తే.. ఖమ్మంలో మున్నేరు ఉప్పొంగుతుంది. ఖమ్మం నగరానికి దక్షిణ భాగంలో దాదాపు 13 కి.మీ. ప్రయాణం సాగించి చింతకాని, ముదిగొండ మండలాల మీదుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. కీసర వద్ద కృష్ణా నదిలో కలుస్తుంది. ఖమ్మం నగరంలో మున్నేరు నదికి ఇరువైపులా అనేక కాలనీలు విస్తరించి వున్నాయి. వర్షాకాలంలో ఉప్పొంగే మున్నేరు.. మిగతా కాలాల్లో పిల్ల కాలువలా ప్రవహిస్తుంది. గత 25 ఏళ్ల ప్రవాహ ఉధృతి లెక్కలను పరిశీలించినప్పుడు మున్నేరు ఖమ్మం వద్ద ఏటా సగటున 33 అడుగుల ఎత్తులో ప్రవహిస్తుంది. అయితే ఈ ఏడాది ఎగువన కురిసిన భారీ వర్షాలతో అనూహ్యంగా 36 అడుగుల ఎత్తులో పోటెత్తడం, అదే సమయంలో ఖమ్మం నగరంలో 15 సెం.మీ. వర్షం కురవడంతో వరద సునామీలా విరుచుకుపడింది. నదికి ఇరువైపులా కిలోమీటరు మేర వరదనీరు నగరంలోకి చొచ్చుకువెళ్లింది. మునుపెన్నడూ ఎరుగని ప్రాంతాలు కూడా వరద తాకిడికి లోనయ్యాయి. ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్‌లో 18 డివిజన్లు పూర్తిగా వరద తాకిడికి గురయ్యాయి. మరో 5 డివిజన్లు పాక్షికంగా వరదపోటుకు లోనయ్యాయి. దాదాపు 24 కాలనీల్లో జనం కట్టుబట్టలతో రోడ్డున పడ్డారు. అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 6వేల ఇండ్లు మునకకు గురయ్యాయి. 20వేల మంది నిరాశ్రయులయ్యారు. విలువైన వస్తువులు వరదపాలు కాగా, వేలాదిమంది బడుగుల ఆవాసాలు ధ్వంసమయ్యాయి. కాలనీల్లో ద్విచక్ర వాహనాలు, కార్లు పూర్తిగా పాడైపోయాయి. వరద తాకిడికి గురైన ఒక్కో ఇంటికి




సగటున రూ.2లక్షల వరకు నష్టం జరిగినట్టు అంచనా. ఖమ్మం నగరంలోని మున్నేరు నదీ తీరాన్ని పరిశీలించినప్పుడు ఇరువైపులా పేదల ఇళ్లు పెద్దసంఖ్యలో కనిపిస్తాయి. మున్నేరు పొంగినప్పుడల్లా వరద నీరు ఇంట్లోకి రావడం వీరికి దశాబ్దాలుగా అనుభవమే. ఆర్థిక స్థోమత లేక వీరు అక్కడే జీవించడానికి అలవాటుపడ్డారు. వాస్తవానికి మున్నేరుకు ఇరువైపులా వున్న బఫర్‌జోన్‌లో నిర్మాణాలు చేపట్టడం నిబంధనలకు విరుద్ధం. నది మధ్య భాగం నుంచి 50 మీటర్ల వరకు నిర్మాణాలు నిషిద్ధం. కానీ అనేక సంవత్సరాల క్రితమే బఫర్‌జోన్‌లో వేలాది ఇండ్లు వెలిశాయి. వీటిలో అత్యధికం పేద, దిగువ మధ్య తరగతి వర్గాలకు చెందినవే. ఎలాంటి అనుమతులు లేకుండా చేసిన ఈ నిర్మాణాలకు అనంతర కాలంలో మునిసిపల్ కార్పొరేషన్ వారు ఇళ్ల నెంబర్లు కేటాయించారు. ఆయా వీధుల్లో డ్రెయినేజీలు, రోడ్లు నిర్మించారు. కరెంటు సరఫరాను అందుబాటులోకి తెచ్చారు. దీంతో ఇండ్లల్లో జీవిస్తున్నవారు అక్కడి నుంచి కదలడానికి సుముఖంగా లేరు. ఇదే అదనుగా ఆర్థిక స్థితిమంతులు కూడా భారీ భవనాలు నిర్మించుకున్నారు. ఇలా కిలోమీటర్ల పొడవునా నదికి ఇరువైపులా నిర్మాణాలు చోటుచేసుకోవడంతో మున్నేరు వరద తాకిడి అనివార్యమైంది. ప్రకృతి విపత్తులు ఊహించని స్థాయిలో ఉంటాయని చెప్పడానికి ఖమ్మం మున్నేరు వరద విలయమే సాక్ష్యం. ప్రవాహ స్థాయిని అధికారులు ఒక విధంగా అంచనా వేయగా, ఇప్పుడది అంచనాను మించిపోయింది. ఈ వరదల నుంచి ఖమ్మం నగరాన్ని రక్షించడానికి నిర్మించతలపెట్టిన రక్షణగోడలను తాజా విలయం ప్రశ్నార్థకం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.690 కోట్ల అంచనా వ్యయంతో 8 కి.మీ. పొడవునా నదికి ఇరువైపులా 33 అడుగుల ఎత్తు, 3.3 మీటర్ల వెడల్పుతో గోడ నిర్మించడానికి నిర్ణయించి ఆర్నెల్ల క్రితం పనులు కూడా ప్రారంభించారు. మున్నేరు ప్రవాహం సగటున 30 అడుగుల మేర ఉంటోందన్న అంచనాతో రక్షణ గోడలకు శ్రీకారం చుట్టారు. అయితే మొన్నటి ప్రవాహం 36 అడుగుల పైనే ఉండటంతో అధికారులు నివ్వెరపోయారు. ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు. రక్షణ గోడల రీడిజైన్‌పై అధ్యయనం చేసే బాధ్యతను నిపుణుల కమిటీకి అప్పగించారు. ఇందుకు ప్రత్యామ్నాయ మార్గాలను నిపుణులు సూచిస్తున్నా అవి ఏ మేరకు ఆచరణలో ఫలితాలను ఇస్తాయో తెలియదు. వరదల సమయంలో తీవ్రంగా చర్చకు వచ్చే మున్నేరు రెస్క్యూ అంశాలు ఆ తర్వాత మరుగున పడిపోవడం రివాజుగా మారింది. మున్నేరు వరదల విలయంలో చిక్కుకోవడం ఖమ్మం నగరానికి తరుచూ అలవాటుగా మారినా, శాశ్వత పరిష్కారాలు మాత్రం ఇప్పుడప్పుడే కనిపించే పరిస్థితులు లేవు. మున్నేరు తీరంతో ఇక్కడి ప్రజల బతుకులు ముడివేసుకొని వున్నాయి. పేదరికం, బతుకుదెరువు, స్థానికత, అస్తిత్వం, సౌలభ్యాలు లాంటి అంశాలు వాటిల్లో ముఖ్యమైనవి. ఇళ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారు మళ్లీ అక్కడికే వెళ్లవద్దని, మెరక ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వరదబాధితులకు చర్విత చరణంగా చెబుతున్నారు. కానీ వారి నుంచి అంత సానుకూల స్పందన కనిపించడం లేదు. మున్నేరు అక్రమ నిర్మాణాలను రాజకీయ నేతలు ఓట్ల కోసం వాటిని ప్రోత్సహించగా, అధికారులు అవినీతి యావలో నిద్ర నటించారు. మున్నేరుతో సహవాసం చేసే వారికి వరద విలయాలూ ప్రళయాలూ తమ జీవనంలో ఒక భాగంగా మారినట్టు కనిపిస్తుంది. కటిక చీకటిలో వరద ముంచెత్తినా రెస్క్యూ బృందాలు రాకముందే ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా ఎవరికి వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు. ప్రాణాలు నిలుపుకుంటూ ఇక్కడ జనం బతకడానికి అలవాటు పడిపోయారని చెప్పడానికి ఇంతకన్నా సాక్ష్యం ఏమి కావాలి!? రక్షణ గోడల గురించి, ప్రత్యామ్నాయ శాశ్వత పునరావాస చర్యల గురించి వారు ఆలోచించడం లేదు. వారి దృష్టంతా ఇప్పుడు తమ జీవితాలను తిరిగి ఎలా మొదలుపెట్టాలనే దానిపైనే ఉంది. మున్ముందు ఖమ్మం నగరానికి మున్నేరు ఎలా పరిణమిస్తుందో కాలమే చెప్పాలి.

## నాగులవంచలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు





టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

మండలంలో అతిపెద్ద గ్రామమైన నాగులవంచలో పారిశుద్ధ్య పనులు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ముమ్మరంగా జరుగుతున్నాయి. గ్రామ కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది ప్రధాన వీధులతోపాటు బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ బ్లీచింగ్ చల్లినారు. అదేవిధంగా పేరుకుపోయిన చెత్తాచెదారం డ్రైనేజీల నుంచి తొలగించారు.

## రజక నాయకుల ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతి మండల అధ్యక్షులు ఎలిమినేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుల కమిటీ సభ్యుల సమక్షంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేశం బీసీ సంఘం సీనియర్ నాయకులు సాయిని యాదగిరి వలిగొండ మండలం ఉప సర్పంచ్ మైసోల్ల మత్స్యగిరి మాజీ .కందుల నరేష్ రేపాక ఉపసర్పంచ్ మాజీ .ఎర్ర మహేష్ ఎంఆర్పిఎస్ నాయకులు. భాస్కర్ బూడిద ప్రవీణ్ మహేష్ బాలరాజు వెంకటేష్ తదితరులు పాల్గొని ఘనంగా నిర్వహించినారు.

## తెలంగాణ మైంన్స్,ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పందుల యాదగిరి గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

తెలంగాణ రాష్ట్ర మైన్స్,ఇసుక లారీ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా పందుల యాదగిరి గౌడ్ ని అసోసియేషన్ ఎన్నుకున్నది. ఈ సందర్భంగా యాదగిరి గౌడ్,విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి దోహదం చేస్తానని తనకు ఉపాధ్యక్ష బాధ్యత ఇచ్చినందుకు అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఆటోనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సలీం,తెలంగాణ రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షులు మంచిరెడ్డి రాజేందర్రెడ్డి,తెలంగాణ మైన్స్,సాండ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్వి దామోదర్ గౌడ్,ఆటోనగర్ న్యూ ఇసుక లారీ అడ్డ అధ్యక్షులు జగదీష్ యాదవ్,తెలంగాణ మైన్స్,సాండ్ ఓనర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు మునుకుంట్ల అంజయ్య,తెలంగాణ మైన్స్,సాండ్ లారీ ఓనర్ అసోసియేషన్ కార్యదర్శి దుప్పెల్లి మధు,తెలంగాణ మైన్స్,సాండ్ లారీ ఓనర్ అసోసియేషన్ సోషల్ మీడియా కన్వీనర్ పెసర సుధాకర్ రెడ్డి,తదితరులు,పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం చేసిన చేనేత కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త-వలిగొండ

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతలకు అభయ హస్తం పథకం ద్వారా వివిధ సంక్షేమ పథకాలను ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి వలిగొండ మండల చేనేత కార్మికులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేనేతల కోసం ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ హ్యాండ్ లూం టెక్నాలజీ ద్వారా శిక్షణ ఇస్తూ ప్రతి విద్యార్థికి నెలకు 2500 స్టైఫండ్, చేనేతల అభివృద్ధి కోసం రూ. 200 కోట్లు, త్రిఫ్ట్ సేవింగ్ బకాయిల కోసం రూ.90 కోట్లు, నేతన్నల రుణమాఫీ కోసం రూ.30 కోట్లు ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి చేనేత మినిస్టర్ తుమ్మల నాగేశ్వర రావుకి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి ఐ ఐ హెచ్ టి ఇనిస్టిట్యూట్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుని పెట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య కొండూరు భాస్కర్, గంజి నారాయణ, జెల్ల నందయ్య, ఆటిపాముల కుమార్, గంజి బాలనరసింహ, మిర్యాల వెంకటేశం, జెల్ల నరహరి, ఐటి పాముల మీనయ్య, దొంత శ్యాంసుందర్, పారిపెల్లి నరసింహ, విగ్నేష్, ఆంజనేయులు, రాజు, లింగస్వామి, ఈశ్వర్ మరియు తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారులి

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యం

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామం ఏడవ వార్డులో వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గజం సత్యం, మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా ఆశ్రయ సేవా సొసైటీ

టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్



ఇటీవల కురిసిన వర్షాలకు మున్నేరు పక్కన నివచించే ప్రజల ఇండ్ల లోనికి నీరు చేరి, వారి జీవన విధానం స్తంభించిన నేపథ్యం ఆశ్రయ సేవా వారికి అండగా తమ వంతు బాధ్యతగా దంసలాపురం కాలనీ లో ఉండేటు వంటి ప్రజలకి నిత్యావసర వస్తువులు పంపిణి చేయడం జరిగింది.సంస్థ చైర్మన్ ఇరుగు నవీన్ మాట్లాడుతూ మున్నేరు దాటికి అనేక మంది కుటుంబాలు చిన్నా భిన్నం అవుతున్నాయని, ఎవరు కూడ అధైర్య పడకూడదు అని, వారికి తమ సంస్థ ఎల్లప్పుడు అండగా ఉంటుంది అని, మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ వరద బాధితులను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, కటకం రత్నాకర్, షేక్ యాసిన్, ముత్తారపు సందీప్, చాపల మడుగు రాకేష్, బాలమర్తి కోటి, ఇరుగు కిరణ్, మహేష్, సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త-పిట్లం



పిట్లం మండలంలోని తిమ్మా నగర్ గ్రామంలో రైతు వేదికలో రైతులకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి కమల తెలిపారు ఇందులో భాగంగా రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలతో రైతులకు సాగు విధానంపై అవగాహన కల్పించారు శాస్త్రవేత్తలు సూచనలు పాటించడం వల్ల భూసారం పెరుగుతుంది. పంట దిగుబడి అధికంగా వస్తుందన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లావణ్య గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-చింతకాని

డిప్యూటీ సీఎం రాష్ట్ర ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు భట్టి విక్రమార్క సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని నాగేశ్వరరావు కొనియాడారు. మంగళవారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో లబ్ధిదారుడు చింతాల రాజేష్ కు 21 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధుల బారిన పడిన ఎంతోమంది పేదలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నగదును మంజూరు చేస్తున్న బట్టి విక్రమార్క పేదల పక్షాన అండగా నిరుస్తున్నారని పేర్కొన్నారు. పేదల కష్టాలు తెలిసిన మహోన్నతమైన వ్యక్తి మల్లు భట్టి విక్రమార్కని అన్నారు. గ్రామంలో ఎంతోమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక చేయూతనిచ్చిన బట్టి విక్రమార్కకు రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆనం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగం రాంబాబు, చింతాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-09-2024


# వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 39వ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో వైవి సభ వేదిక ప్రాంగణం వద్ద చాకలి ఎస్సీ సాధన సమితి మండల అధ్యక్షులు మాచర్ల దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి చాకలి ఎస్సీ సాధన సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పసునాది విజయ్, మన రజక సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల నవీన్, తెలంగాణ ఉద్యమకారుడు చిత్తరి సోమన్న పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మకు విప్లవ జోహార్లుచిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ వీర వనిత 1919లో జన్మించి10 సెప్టెంబర్ 1985లో పరమపదించారు, 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపూరం గ్రామంలో ఓరుగంటి మల్లమ్మ సాయిలు కు నాలుగు సంతానంగా చాకలి ఐలమ్మ జన్మించింది పాలకుర్తి కి చెందిన చిట్యాల నరసయ్యతో ఐలమ్మ బాల్య వివాహం జరిగింది (అప్పటికి ఆమె వయసు (13) ఏడ్లు) వీరికి ఐదుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం చాకలి కులవృత్తి వారికి జీవనాధారం

1940-1944 మధ్యకాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్ రజాకార్ల అరాచకాలపై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టింది ఐలమ్మ అగ్రకులాల స్త్రీలు దొరసానులు తమను కూడా దొర అని పిలువకపోతే ఉన్నత కులాలతో పాటు వారి అనుంగు ఉంపు డు కత్తెలలో కూడా ఉన్న రాక్షస ప్రవృతి అనేక పీడన రూపాలు విరుచుకు పడేవి తమను దొర అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీ మీద తమ భర్తలను ఉసిగొల్పి దగ్గరుండి అవైద్యం చేయించేవారు ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొరేవ్వాడు నా ప్రాణం పోయాకే ఈ పంట భూమి మీరు దక్కించుకోగలరు అంటూ మాటల్ని తూటాలుగా మలుచుకొని త్వరలో గుండెల్లో బడ బగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో 40 ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుంది అందులో నాలుగు ఎకరాలు సాగు చేశారు పాలకుర్తి పట్వారి వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది జీడి సోమ నరసయ్య నాయకత్వంలో ఆంధ్ర మహాసభ ఏర్పడింది ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలుగా పాలకుర్తి పట్వారి శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. అయినప్పటికీ కోర్టులో తీర్పు దేశ్ ముఖ్ కు వ్యతిరేకంగా వచ్చింది ఐలమ్మ కుటుంబాన్ని దాన్యం తమదేనని పంటను కోసుకు రమ్మని వంద మందిని దేశ్ ముఖ్ పంపాడు ఆంధ్ర మహాసభ కార్యకర్తలు వరి ని కోసి వరి కట్టలు కట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి సకిలం యాదగిరి లు సైతం ధాన్యపు బస్తాలను భుజాలపై మోశారు కొండ లక్ష్మణ్ బాపూజీ సహకారంతో అయిలమ్మకు అనుకూలంగా తీర్పు వచ్చింది రజాకారుల ఉపసేనాధి పతి అయిన దేశ్ ముఖ్ రెండుసార్లు పరాజయం పాలయ్యాడు ఐలమ్మ ఇంటిని కూడా తగలబెట్టారు ధాన్యాన్ని ధనాన్ని ఎత్తుకెళ్లారు ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్టు వారి ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ ఐలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు ఈ దొరగాడు ఇంతకంటే ఇంక నన్ను ఏ విధంగా నష్టపెట్ట గలడు అని తనలో తాను ప్రశ్నించు కొన్నది నీ దొరగాడు ఏం చేస్తాడ్రా అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేత బూని గుండాలను తరిమికొట్టింది కాలినడకన వెళ్లి దూరకు సవాలు విసిరింది ఐలమ్మ భూ పోరాటంలో విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడి చేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు ఐలమ్మ భూ పోరాటంతో మొదలుకొని సాయుధ రైతాంగ పోరాటం చివరి వరకు నాలుగు వేల మంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10/1985 న అనారోగ్యంతో మరణించింది, మరోసారి విప్లవ వీర నారి ఐలమ్మ కు జోహార్లు..ఈ కార్యక్రమం లొ పసునాది వెంకన్న,మాచర్ల సోమయ్య, రామచంద్రు , భిక్షం, లాలయ్య,చింతల వెంకన్న, శ్రీను, శివ, మాచర్ల, నరసమ్మ సాయమ్మ, పసునాది లావణ్య పాల్గొన్నారు.

## వృద్ధునికి ఆసరా అందించి ఆశ్రమంలో చేర్పించిన జర్నలిస్టులు



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ పట్టణానికి చెందిన విట్టల్ అనే వృద్ధునికి ఎలాంటి ఆసరా లేకపోవ డం తోమీ డియాలో పనిచేసే నలుగురు జర్నలిస్టులు ముందుకు వచ్చి వృద్ధాశ్రమంలో చేర్పిం చారు.వివరాల్లోకి వెళ్తే బాన్సువాడ పట్టణంలోని గూడెం గల్లీ కి చెందిన వృద్ధుడు విట్టల్ అక్కడ ఇక్కడ ఆ పనులు ఈ పనులు చేస్తూ జీవనం సాగించేవాడు.ఇటీవల ఓ ప్రమాదంలో వృద్ధుని కాలుకు దెబ్బ తగిలింది.దీంతో నడవలేని పరిస్థితిలో ఉండగా,అటు కుటుంబ సభ్యులు,ఇటు ఎవరు పట్టించుకునేవారు లేకపోయారు. విషయం తెలుసుకున్న బాన్సువాడ పట్టణానికి చె ందిన ఆయా మీడియాలలో పనిచేస్తున్న నలుగురు జర్నలిస్టులు ముందుకు వచ్చి కామారెడ్డి స వీపంలోని ఉగ్రవాయి వృద్ధాశ్రమంలోచేర్పించారు.పలువురు దాతలు ముందుకు వచ్చి,ఆర్థికసాయంఅందించారు.వృద్ధాశ్రమంలో చేరిపించిన జర్నలిస్టులను పలువురు అభి నందించారు.వృద్ధునికి ఆసరా అందించి ఆశ్రమంలో చేర్పించిన జర్నలిస్టులు బాన్సువాడ పట్టణ సీఐ మున్నూరు కృష్ణ,ఈగ రాజిరెడ్డి,సెవెన్ హిల్స్ ఆస్పత్రి యాజమాన్యం ప్రవీణ్ రెడ్డి, నందిగామ శశికిరణ్ రెడ్డి,మంత్రి మనోజ్ కుమార్,జాడే గోపాల్,ఉ డుగుల సంజీవ్,సందేశ్ (సాఫ్ట్వే ఓర్), సప్తగిరి గణేష్ లు ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించారు. వృద్ధాశ్రమంలో చేరిపించిన టీవీ9మధుసూదన్ రెడ్డి, రాజ్ న్యూస్ రిపోర్టర్ కోటగిరి సతీష్, మన తెలంగాణ శ్రీనివాస్, వాస్తవం జిల్లా స్టాపర్ మారిశెట్టి హనుమాన్లు జర్నలిస్ట్ యువకులకు పలువురు అభినందించారు.

## చిట్యాల ఐలమ్మకు నివాళులర్పించిన



రజక రిజర్వేషన్ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు- ఉప్పల వెంకటేష్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రజక రిజర్వేషన్ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల ఈసందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఊరిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసి మన కులస్తుల ఐకత్యను చాటేవిధంగా మన హక్కుల సాధన దిశగా అడుగులు వేయాలని కోరారు. దేశ చరిత్రలోనే మహోన్నత స్థానం సంపాదించిన వీర వనిత మన తల్లి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర రజక కులస్తులకు వందనాలు అభివందనాలు .నేడు ప్రతిఒక్కరు చైతన్యం చెంది మన హక్కులకై వివిధ రకాలుగా ఉద్యమాలు చేయడం వాటి సాధన దిశగా ముందుకు సాగడం మన ముందున్న లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఏపూరి సతీష్, బిఆర్ఎస్ మండల నాయకులు ఉప్పల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, రజక సంఘ నాయకులు కుక్కుట్.

## బీసీ కుల గణన చేపట్టలని తెలంగాణహైకోర్టు తీర్పునివ్వడం హర్షనీయం

లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త - చౌటుప్పల్



భారతదేశంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు బీసీ కులగనన చేపట్టాలని సంచలనమైనటువంటి తీర్పుని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్టు బారసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా బీసీ ఉద్యమాలకు నేతృత్వం వహిస్తూ హైకోర్టు న్యాయవాదిగా అనేకమైనటువంటి కేసులను వాదిస్తూ నా న్యాయవాద వృత్తి ద్వారా ఈ న్యాయవ్యవస్థ ద్వారా ప్రజలకు న్యాయాన్ని అందించాలని కృషి చేస్తున్నాము అందులో భాగంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది ఈరోజు హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి అల్టిమేట్ విధిస్తూ ఉత్తర్వ్యులను జారీ చేస్తూ మూడు నెలల్లో కులగలను చేపట్టాలని తీర్పునీయడం హర్షనీయమని తెలియజేస్తున్నామన్నారు. ఈ యొక్క పిటిషన్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఫైల్ చేయడం జరిగింది అదేవిధంగా మా లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా నర్రి స్వామి అనేకమంది న్యాయవాదులు ఇందులో వాదనలు వినిపించడం జరిగింది. కాబట్టి మూడు నెలల్లో సంపూర్ణమైన బీసీ కుల గణన చేపట్టిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అందుకు అనుగుణంగా అనేక మందిని ప్రజాప్రతినిధులు తయారు చేసుకోవడంలో బీసీ నాయకులలు భాగస్వామ్యులు కావాలని రాజ్యాధికారాన్ని బీసీలు తీసుకోవాలని తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగుల శ్రీనివాస్ యాదవ్ , తిరుపతి హనుమంతు మహేష్ గురువయ్య గౌడ్ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు ముషం చంద్రశేఖర్ , రామ ప్రతిజ్ఞ చారి, నరసింహ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి



ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘాల జిల్లా అధ్యక్షులు

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా

ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘాల జిల్లా (జనగాం, వరంగల్, హనుమకొండ, ములుగు) అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కమిషనర్ ప్రియాంకను కలిసి, మత్స్యకారుల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారికి వివరించారు. ఇటీవలి కాలంలో మీరు నూతనంగా ఇచ్చిన ఆదేశానుసారము వ్యక్తిగతంగా కుల దృవీకరణ పత్రము, గ్రామ కార్యదర్శితో ధ్రువీకరణ పత్రము తెస్తేనే మెంబర్షిప్ ఇస్తామని చెప్పడం జరిగిందని, మరి ఈ విషయంలో వ్యక్తిగతంగా కుల ధ్రువీకరణ పత్రములు గ్రామ కార్యదర్శులు ద్వారా ధ్రువీకరణ పత్రాలు సాధ్యం కాదు. పాత పద్ధతిలోనే సభ్యత్వాలు ఇవ్వాలని, మరణించిన మత్స్యశాఖ సభ్యులకు ఎక్స్ గ్రేసియా తొందరగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పంపిణి చేసే ఉచిత చేపల విత్తనాలు నాణ్యమైనవిగా ఉండే విధంగా చూడాలని కోరగా, కమిషనర్ ప్రియాంక సానుకూలంగా స్పందించారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు చొప్పరి సోమయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు సాదు రఘు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు బుస మల్లేశం, జనగాం జిల్లా అధ్యక్షులు నీల రాజుల బృందం పాల్గొన్నారు.

# నిరంకుశత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ



ఐలమ్మ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం

రాహుల్ గాంధీ చెప్పినట్టు అతి త్వరలో రాష్ట్రంలో బీసీ కులగణన

చిట్కుల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

నీలం మధు ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-బ్యూరో

: తెలంగాణ తొలి భూ పోరాట వనిత, నిజాం రజాకార్లకు, అరాచకాలకు ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా చిట్కుల్ గ్రామంలోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. నిజాం రజాకార్ల నిరంకుశ పాలనలో వెట్టి చాకిరితో మగ్గిపోయిన బతుకులను బాగు చేయడానికి, బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు ఆమె చేపట్టిన ఉద్యమం అణచివేతను ప్రశ్నించేలా ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో దేశంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు. అదే ఐలమ్మ పోరాట పటిమ, ధైర్యాన్ని ఆసరాగా చేసుకుని తాను సైతం ముందుకు వెళ్తున్నానని తెలిపారు. ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే తాను ఎల్లప్పుడూ కృషి చేస్తూ స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని వెల్లడించారు. ప్రజలే తన కుటుంబంగా ముందుకు వెళ్తూ వారి ఆధారాభిమానాలతో మరింత సేవ చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మన రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి వెంకటేష్, మాజి సర్పంచ్ సుంకరి రవీందర్, మాజి ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వి.నారాయణ రెడ్డి, పొట్టి నారాయణ రెడ్డి, కృష్ణ, మురళీ, వెంకటేశ్, సత్యనారాయణ, బాబు, కిషోర్, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## బారాస ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఐలమ్మ విగ్రహానికి బాన్సువాడ పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్, బాన్సువాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు షేక్ జుబేర్ కొబ్బరికాయ కొట్టి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చేసిన కృషిని కొని ఆడారు. ఆమె జీవితం నేటి మహిళకు ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోచాకలిసాయిలు,మహేష్ ,శివ సూరి , మౌళ,రమేష్ యాదవ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## బోర్లం గ్రామంలో ఘనంగా చిట్యాల (చాకలి) ఐలమ్మ వర్ధంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో గ్రామ రజక సంగం ఆధ్వర్యంలో మంగళవారం రజక సంగం భవన్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి సాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళ్లు అరిపించిన కామారెడ్డి జిల్లా రజక సంగం గౌరవ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు బోర్లం గ్రామ రజక సంగం అధ్యక్షులు మద్ది గంగారాం. ఈ కార్యక్రమం లో సంఘసభ్యులు మద్ది బాలరాజ్ (సిద్దు),కైరతి సాయిబాబా, గోపన్ పల్లి కపిల్, రమేష్, రాములు, గంగారాం,తదితరులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/11/2024 6:37 AM Page 4



## 16న ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** సిఎం రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు పెండింగ్ పదవుల భర్తీపై అధిష్టానంతో చర్చించేందుకు సిఎం ఈ టూర్‌కు వెళుతున్నట్టుగా సమాచారం. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ నిమిత్తం సిఎంతో పాటు, పలువురు రాష్ట్ర సీనియర్ నేతలతో ఏఐసిసి కొన్ని రోజులుగా చర్చలు సాగిస్తోంది. అయితే నేతల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో మంత్రివర్గ విస్తరణ వాయిదా పడుతూ వస్తోంది. ఈ క్రమంలో మరోసారి అధిష్టానం మంత్రివర్గ కూర్పుపై సమావేశం కానున్నట్టుగా తెలిసింది. మంత్రివర్గ విస్తరణతో పాటు ఇప్పటికే సిద్దం చేసిన 27 నామినేటెడ్ పోస్టులకు సంబంధించిన జాబితా, పిసిసి కార్యవర్గ సభ్యుల ఎంపిక వంటి విషయాలపై నిర్ణయం తీసుకునేందుకు సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళుతున్నట్టుగా తెలిసింది. అయితే ఈ పర్యటనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ గౌడ్, శ్రీధర్ బాబులకు కూడా ఢిల్లీ నుంచి పిలుపు వచ్చినట్టుగా సమాచారం.

## కేతిరెడ్డి ఆనకట్ట ద్వారా వచ్చే కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేల్

### తెగిన కాలువ గండ్లను మరమ్మత్తులు చేయిస్తానని హామీ

### గొట్టిపర్తి లో రైతులు పొలాలకు వెళ్లే దారి వేయిస్తానని హామీ

### రావులపల్లి రావులపల్లి ప్రక్క తండాలోఅలుగుల పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గొట్టిపర్తి రావులపల్లి గ్రామాలలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం పర్యటించారు.ఇటీవల కురిసిన భారీ వర్షానికి కేతిరెడ్డి ఆనకట్టకు గండ్లు పడ్డాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆనకట్టను పరిశీలించారు. బయన్నబాగునుండి వచ్చే వరద కాలువలు ఎక్కువగా ప్రవహించడంతో పక్కనే ఉన్న కాలువ గండ్లు పడ్డాయి. ఇరిగేషన్ అధికారులతో పర్యవేక్షించి మరమ్మతులకు కావలసిన ఏర్పాట్లను ఎమ్మెల్యే ఎస్టిమేషన్ వేయించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మరియు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో అలాగే జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ కు జరిగిన నష్టం పై తెలియపరిచారు. అధిక మొత్తంలో నిధులను సమకూర్చి రైతులకు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు హామీ ఇచ్చారు. అనంతరం రావులపల్లి గ్రామంలో ఊరికి అనుకుని ఉన్న చెరువును పరిశీలించారు. దాని పక్కనే ఉన్న దారి కిలోమీటర్ మేరా రైతులు పంట పొలాలకు వెళ్లడానికి, ధాన్యం తోలుకోవడానికి, బాట కొరకు గ్రామ రైతులు బాటకు భూమి ఇస్తున్నట్లుగా ఒప్పంద కుదుర్చుకున్నామని చెప్పగా రైతుల కోరిక మేరకు ఆ యొక్క బాటను వేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఇటీవల కురిసిన వర్షానికి రైతులు నష్టపోయారు. వారిని పరామర్శించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు స్థానిక గ్రామ ప్రజలు రైతులు కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## బస్ స్టాప్ లేక ప్రజల ఇబ్బందులు



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని యాపల్ ప్రాంతంలో బస్ స్టాప్ తొలగించడంతో యాపల్ పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, పట్టణంలో జాతీయ రహదారి నిర్మాణం చేయడంతో యాపల్ లో ఉన్న బస్టాప్ ను తొలగించడం జరిగిందని, దీంతో యాపల్ పరిసర ప్రాంత ప్రజలు బస్టాప్ లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షానికి తడుస్తూ, ఎండకు ఎండుతూ ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై నేషనల్ హైవే అథారిటీ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా యాపల్ ప్రాంతంలో బస్టాండ్ నిర్మించి, ప్రజల సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాపల్ ప్రాంత పలువురు నాయకులు ఎండి అబ్బాస్, నోముల శ్రీధర్, జి గోవర్ధన్, ఓ నర్సింగ్, ఎండి మజార్, ప్రజలు పాల్గొన్నారు.

## కోటగల్లి దుర్గామాత ఆలయంలో సామూహిక కుంకుమార్చన మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన కోట దుర్గమ్మ ఆలయంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు, కాలనీ మహిళలతో కలిసి సామూహిక కుంకుమార్చన చేయించారు. అంతకు ముందు జలాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించి అందంగా ముస్తాబు చేశారు. తీర్థ, ప్రసాద, నైవేద్యాలు, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రుద్రాంగి లక్ష్మణ్ చారి కుమారులు శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్ తో పాటు ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## కల్వర్టులు కింద పెరిగిన పిచ్చి చెట్లు కొమ్మలను తొలగించిన మున్సిపల్ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని పీఎస్ఆర్ జర్నలిస్ట్ కాలనీ సమీపంలో గల కల్వర్టు కింద పెరిగిన పిచ్చి మొక్కలు, చెత్తను ,జెసిబి సహాయంతో మంగళవారం బాన్సువాడ మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ పనులను బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ పరిశీలించారు .ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ జగదీష్, మున్సిపల్ ఏ ఈ శ్రీకాంత్, తో పాటు పరిశుద్ధ కార్మికులు, తదితరులు, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జడ్చర్ల లక్ష్మారెడ్డి సతీమణి అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

మాజీ మంత్రి జడ్చర్ల లక్ష్మారెడ్డి సతీమణి స్వర్గస్తులైనారు .ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే ,ఏనుగు రవీందర్ రెడ్డి ఆమె అంత్యక్రియలో తన అనుచర గణంతో కలిసి పాల్గొన్నారు. ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆమె లేని లోటును తట్టుకునే శక్తి, యుక్తులు, ఆమె కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ప్రసాదించాలని మనసారా వేడుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ అనుచర గణం ప్రతినిధులు, తదితరులున్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మార్గదర్శకం చేశారు. ఆమె విగ్రహానికి పూలమాలవేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె చేసిన పోరాట పటిమ ను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ రజక సంఘం ప్రతినిధులు రమేష్ ,మహేష్, గంగారాం, తోపాటు రజక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐలమ్మ ధైర్యం,త్యాగం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

చాకలి ఐలమ్మ కడు పేదరికంలో పుట్టినప్పటికి,ఆమె ధైర్యం,త్యాగం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ తెలిపారు. చాకలి ఐలమ్మ 39 వ వర్ధంతిన్ని మంగళవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఆనాడు దొరలు,రజాకార్లకు ఎదురొడ్డి,భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసి, విజయం సాధించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె చేసిన పోరాటాలు త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆమెను నేటి బిసి సమాజం స్ఫూర్తిగా తీసుకొని, రిజర్వేషన్లు సాధించే దిశగా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. రాబోయే రోజుల్లో ఆమె జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. పట్టణ మార్కెట్ లోని ఎస్బిఐ బ్యాంక్ పక్కన గల కాళీ స్థలంలో చాకలి ఐలమ్మ, మహాత్మ జ్యోతిరావు పూలే స్మారక స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం తోపాటు అన్ని రాజకీయ, కార్మికుల సంఘాలు, పట్టణ ప్రజలు అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ,ఐలమ్మ 100వ జయంతి వరకు స్టడీ సర్కిల్ ను పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కుర్రె శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణ జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా పట్టణానికి చెందిన కుర్రె శ్రీనివాస్ ను నియమితులయ్యారు. ఈ మేరకు శ్రీనివాస్ కు మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఉదారి చంద్రమోహన్ గౌడ్ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుర్రె శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో ఉంటూ స్థానికంగా ఉండే పలు విషయాలపై విశ్లేషణలు అందిస్తూ, పలు సమస్యలపై వార్త కథనాలు అందించి, పట్టణ, నియోజకవర్గ ప్రజల మన్ననలు ఉండడం జరిగిందని అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజల్లో చెరగని ముద్ర వేస్తూ, ప్రజలందరికీ సన్నిహితునిగా పట్టణంలో తనకు మంచి గుర్తింపు కలదన్నారు. తనపై నమ్మకంతో తనకి పదవీ బాధ్యతలు అప్పగించిన సంఘం జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి పట్టణ అధ్యక్షుడు సకినాల శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధనకై నిత్యం పోరాటాలు చేస్తూ, బీసీల హక్కులు కాపాడానికై సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, తనకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

## హైడ్రా రుద్రూర్లో రానున్న ఓ రహస్యం బయటపడిందా

### రుద్రూర్ చెరువుకు సంబంధించిన భూములపై విచారణ చేపడతాము ఉన్నత

### అధికారులు తమకు ఆదేశాలిస్తే కబ్జా చేస్తే ఆ కబ్జాలను తీస్తామన్న అధికారి

### త్వరలో ధరణిలో ఎక్కించిన పేర్లను వాటిపైన చర్యలు తీసుకుంటామన్న అధికారి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలంరుద్రూర్ గ్రామంలోని చెరువు భూములను, శిఖం భూములను ,కబ్జా చేసిన వారి పై ఉన్నత అధికారులు ఆదేశాలు ఇస్తే తప్పకుండా వాటిపైన చర్యలు తీసుకుంటామని. కబ్జా చేసినట్టు ఫిర్యాదులు ఇవ్వాలని ఈ సర్వే నంబర్లు ఎవరు కబ్జా చేశారు. భూములు ధరణి పేర్లతో ఎవరు ఎక్కించారో ఆ ఆధారాలు బయట పెడితే వాటిపైన తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఓ రెవెన్యూ అధికారి తెలుపడం జరిగింది. ఇంకొన్ని రోజుల్లో రుద్రూర్లో హైడ్రా వస్తుందని ఓ ప్రభుత్వాధికారి తెలుపడం జరిగింది. మరి హైడ్రా వస్తే కబ్జా చేసినావి బయటకు తీస్తారు మరి వాటిలో అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిడిలో లేకుండా వాటిపైన చర్యలు తీసుకుంటార వేచి చూడాల్సింది అని రుద్రూర్ గ్రామప్రజలుచర్చించుకుంటున్నారు.



## మేము సైతం స్వచ్ఛంద సంస్థ సేవ గుణం

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

పట్టణంలోని గాంధీ బొమ్మ ప్రాంతానికి చెందిన నిరుపేద ప్రైవేట్ డ్రైవర్ పరమేష్ అనారోగ్యంతో మృతి చెందగా మేము సైతం స్వచ్ఛంద సంస్థ పరమేష్ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించి, సేవా గుణాన్ని చాటింది. మంగళవారం పరమేష్ కుటుంబ సభ్యులకు దాతల సహకారంతో సేకరించిన 6, 100 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్, సభ్యులు తుర్లపాటి సోమయ్యలు మాట్లాడుతూ, ప్రైవేట్ డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించే పరమేష్ అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా, అతని అంత్యక్రియలకు సైతం డబ్బులు లేని స్థితిలో పరమేష్ కుటుంబం ఉందని, అతనికి ముగ్గురు ఆడపిల్లలని తెలిపారు. పరమేష్ కుటుంబం అత్యంత దినస్థితిలో ఉందని, దాతలు ఎవరైనా ముందుకొచ్చి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

TIMES OF VARTHA (11-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/11/2024 6:37 AM Page 5



# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలి



**ఏర్పాట్లపై అధికారులతో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమీక్ష**

**శోభాయాత్ర మార్గాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ**

**అపశృతులకు తావులేకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశం**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ గణేష్ నిమజ్జనోత్సవం జరుపుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ మంగళవారం వినాయక శోభాయాత్ర కొనసాగే మార్గాన్ని పరిశీలించారు. అంతకుముందు పోలీస్ కమిషనరేట్ లో ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి కలెక్టర్, సీ.పీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లతో కలిసి సంబంధిత అధికారులతో వినాయనక నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అపశ్రుతులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఎలాంటి వదంతులను నమ్మవద్దని, పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలు, మిలాద్ - ఉన్ - నబీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నిజామాబాద్ తో పాటు బోధన్, ఆర్మూర్ పట్టణాలలో సైతం నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ వేడుకల సందర్భంగా ఎవరైనా అల్లర్లు సృష్టించేందుకు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేందుకు ప్రయత్నించే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. ఈ మేరకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, శోభాయాత్ర కొనసాగే మార్గాలలో సీ.సీ కెమెరా నిఘా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని సీ.పీ కల్మేశ్వర్ తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా మరో 20 శాతం వరకు వినాయక ప్రతిమలు ప్రతిష్టించడం జరిగిందని, ఇందుకు అనుగుణంగా బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తామన్నారు.కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

# ఎత్తయిన పర్వతాలను అధిరోహించడం గొప్ప విషయం



**బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి**

**కలెక్టర్, సీపీ లతో కలిసి పర్వతారోహకునికి ఘన సన్మానం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పర్వతారోహణ పట్ల అభిరుచిని పెంపొందించుకుని ప్రపంచ ప్రఖ్యాత పర్వతాలను అధిరోహిస్తున్న నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం నాళేశ్వర్ గ్రామానికి చెందిన ఏ. మారుతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఎవరెస్టు పర్వతాన్ని అధిరోహించేందుకు సమాయత్తమైన మారుతి ఇప్పటికే కిలిమంజారో పర్వతాన్ని, రష్యాలోని అత్యంత ఎత్తైన ఎల్బ్రస్ పర్వతాలను అధిరోహించడం ఎంతో గొప్ప విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. జిల్లాకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తెస్తున్న మారుతి ఎవరెస్టు అధిరోహణ లక్ష్యాన్ని సైతం సాధించాలని ఆకాంక్షించారు. పర్వతారోహకుడు మారుతికి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని అన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

ప్రశాంతమైన వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సూచించారు. పట్టణంలోని ప్రాణహిత కాలనీలో కల వినాయక మండపాన్ని సోమవారం అయినా సందర్శించారు. ఈ సందర్భంగా వినాయక మండపం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈసందర్భంగా పోలీసు వారి సూచన మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన వినాయక మండలి నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు తోట రాజిరెడ్డి, పుల్లూరి లక్ష్మణ్, కోరవేన లక్ష్మణ్, రెడ్డి, పల్సర్ సత్తి, బట్టు రాజ్ కుమార్, తోట సురేందర్, భీమారం సదానందం, ఇప్ప సమ్మయ్య, గడాల సాంబయ్య, భోగ పోషాలు, బన్ని, అక్షయ్, రాకేష్, సందీప్ లు పాల్గొన్నారు.


# చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపునకై అక్టోబర్ 4న నిర్వహిం చనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం ఏరియాలోని కేకే ఓసీపీ, ఎస్ అండ్ పిసి విభాగంలో చలో హైదరాబాద్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా దూల శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన జీవోలను సవరించి, వేతనాలు పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా కార్మికుల వేతనాల పెంపుదలకై సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట లో భాగంగా చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ యూనివర్సిటీకి వెంటనే వీసీని నియమించాలి



**ఇంజనీరింగ్ కోర్సులను తీసుకురావాలి**

**పిడిఎస్యు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపతి రెడ్డికి వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని డిచపల్లి లో గల తెలంగాణ విశ్వవిద్యాలయానికి నూతన వీసీ ని వెంటనే నియమించాలని, యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టాలని కోరుతూ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుంచి యూనివర్సిటీలో రెగ్యులర్ విసి లేకపోవడం వలన విద్యార్థుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, మైగ్రేషన్ కాన్వకేషన్, మెమోలు అప్లై చేసుకున్న నెలలు గడిచినా ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు పై చదువులను, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని అన్నారు. అంతేకాకుండా గర్ల్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి నూతనంగా మరో హాస్టల్ ను త్వరలో నిర్మించాలని, రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన యూనివర్సిటీలో బోధన కుంటుబడిపోయిందని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హెల్త్ సెంటర్లో ఇద్దరు ఏఎన్ఎంలతోనే కొనసాగిస్తున్నారని, అనారోగ్యం సంభవిస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని ఇందులో సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెడితే జిల్లా విద్యార్థులకు పక్కన ఉన్న జిల్లా విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, దేవిక, వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానాలతో పాటు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

టైమ్స్ ఆఫ్ వార్త- మంచిర్యాల జిల్లా ప్రతినిధి



వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా మండలి నిర్వాహకులు అన్నదానాలతో పాటు రక్తదా న శిబిరాలు నిర్వహించాలని ఇండియన్ రెడ్డి సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, ప్రస్తుతం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గల ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రంలో రక్త నిలువలు అట్టడుగు స్థాయి చేరుకొని, రక్తం అందగా తల సేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రాస్తులు, ప్రభుత్వ ఆసుపత్రి గర్భిణీ స్త్రీలు అల్లాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి, ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని కోరారు. వినాయక మండలి నిర్వాహకులు, వినాయక ఉత్సవాల్లో కీలకపాత్ర పోషించే యువకులు రక్తదానంపై దృష్టి పెట్టి, అన్నదానం ఇతర కార్యక్రమాలతో పాటు స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.

# ఆదివాసీల భూమిని వారికే స్వాధీనం చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలో పాత బస్టాండ్ లో లోని సర్వే నెంబర్ 130 లోపల భూమిని సీనియర్ పాత్రికేయుడు, ప్రముఖ న్యాయవాది ఇరువురు కలిసి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, ఆదివాసీలమైన భూమిని ఆదివాసీలకే స్వాధీనం చేయాలని బాధితులు కోరారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, సర్వేనెంబర్ 130లో బూనేని మేకల ఎర్రయ్య, బూనేని మేకల సుగుణ, బూనేని మేకల లక్ష్మన్న పట్టాదారుల పేరు మీద ఉన్న ఎస్టీ నాయక్ పోడు లకు చెందిన భూమిని స్వాధీనం చేసుకునేందుకు, సీనియర్ పాత్రికేయుడు, ప్రముఖ న్యాయవాది ఇరువురు కలిసి, గోడ కట్టడం జరిగిందని ఆరోపించారు. పట్టణ మున్సిపల్ అధికారులకు, పోలీస్ అధికారులకు కబ్జాదారులపై తమ భూమిని కబ్జా చేయడంతో పాటు, తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ నుంచి వచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాలు తమ దగ్గర ఉన్నప్పటికీ, జాతీయ రహదారి నిర్మాణం కోల్పోయిన భూమికి సంబంధించిన డబ్బులు సైతం తమ ఖాతాలను పడ్డాయని, ఆధారాలు చూపెట్టినప్పటికీ ఏ అధికారి స్పందించకపోగా, కబ్జాదారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఆదివాసీలమైన తమ భూమిని తమకే స్వాధీనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితులు బూనేని మేకల సుగుణ, బూనేని మేకల లక్ష్మీ, బూనేని మేకల జమున, బూనేని మేకల పోసు, బూనేని మేకల సుజాత, ఏదుల ఎల్లక్క లు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

దొరల పాలనను ఎదురొడ్డి మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేతబూనిన వీరవనిత చాకలి ఐలమ్మ అని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఎడపల్లి మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహం వద్ద మండల రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ జడ్పీవైస్ చైర్మన్ రజితయాదవ్ ,స్థానిక మాజీ సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్ లు చాకలి ఐలమ్మ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్, సర్పంచ్ ఆకుల మాధవి శ్రీనివాస్ లు మాట్లాడుతూ... వరంగల్ జిల్లాలో పుట్టిన చిట్యాల చాకలి ఐలమ్మ నిమ్న జాతిలో ఆణి ముత్యమని రజాకర్ల పాలనలో వారి అరాచకాలపై ఎదురొడ్డి పోరాడిన ధీరవనిత అని కొనియాడారు.అగ్ర కులాలను “దొర” అని పిలిపించుకునే సంస్కృతికి చరమగీతం పాడి, భూపోరాటం నిర్వహించిన గొప్ప పోరాట యోధురాలు అని అన్నారు.ఆమె చేసిన భూపోరాటం మొదలు సాయుధ పోరాటం వరకు సుమారు పది లక్షల ఎకరాలను పంపిణీ చేసి పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు.ప్రతి ఒక్కరూ ఐలమ్మ పోరాట ప్రతిమను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి, తాజామాజీ ఎంపీటీసీ గుంజరి మనీషా రాజు, గ్రామ పెద్దలు బంజ కామప్ప, జనగాం మోహన్ రెడ్డి, మండల రజక సంఘం అధ్యక్షులు దేగామ ముత్యం, ప్రధాన కార్యదర్శి మల్లెపూల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరక్టర్ చేపూర్ కిషోర్,లక్ష్మణ్, లింగయ్య, సురేష్, స్థానిక రజకులు, సుదర్శన్, భాస్కర్, నాగయ్య, సాయిలు, బాబాయ్య, యాదవ్,గంగశేఖర్, అబ్బులు, హన్మాండ్లు, మహిళలు ఉమ, పద్మ, లలిత, రేఖ,జ్యోతి, లక్ష్మి, మండల రజక సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్యవేదిక అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య పిలుపునిచ్చారు. చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 39 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా సాయుధ పోరాటం చేసిన వీరనారీ చాకలి ఐలమ్మని కొనియాడారు. తెలంగాణ తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూర్ల గ్యాని, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలి



**జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో రైతులందరికీ యుద్ధ ప్రాతిపాదికన రుణమాఫీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వేల్పూర్ భూమయ్య కోరారు. ఆర్మూర్ పట్టణంలోని ఐఎఫ్టియు ఆఫీసులో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పాల్గొని భూమయ్య మాట్లాడుతూ రైతే రాజుని రైతు లేనిదే రాజ్యం లేదని అనేక ప్రసంగాలు చేస్తున్న పాలకులకు రైతుల కష్టం కనిపించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు రుణమాఫీ వివిధ కారణాలతో పెండింగ్లో పెట్టిన అందరికీ వెంటనే రుణమాఫీ డబ్బులు బ్యాంకుల్లో జమ చేయాలని ఆయన కోరారు. ఇటీవల వరదల వల్ల నష్టపోయిన రైతన్న ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు భరోసా డబ్బులు వెంటనే వేసి అండగా నిలవాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కట్టివ్వాలని, స్వామినాథన్ సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి కృషి చేయాలని భూమన్న కోరారు. జిల్లాలో వానరవల్ల నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బాబురావు, సహాయ కార్యదర్శి దేవన్న పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
11-09-2024

6

## చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం



**రజాకార్లను తరిమికొట్టిన ధీరురాలు**

**ప్రజాపోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన యోధురాలు**

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

వీరనారి చాకలి ఐలమ్మకు బోధన్ పట్టణంలో ఘన నివాళులు అర్పించారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో, శక్కర్ నగర్ లోని రజక సంఘం కమ్యూనిటీ భవనం వద్ద రజక సంఘం ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజాకార్లు, భూస్వాములు, దొర ఆగడాలను ఎదురొడ్డి నిలిచిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. మహిళలు ఇంటి నుంచి బయటకు రావడానికే ఆలోచించే రోజులలో సమాజంలో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు పోరాటం చేశారన్నారు. ఐలమ్మ సేవలను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం ఆమె జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తోందన్నారు.ఆ మహనీయురాలి అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రావు దేశాయ్, నక్క లింగారెడ్డి, చౌదరి నడిపి గంగాధర్, పెద్ద ఉషయ్య, గడ్డం మోహన్, పెంటోల్ల లక్ష్మణ్, మల్లె పూల శంకర్, పెంటోల్ల ధర్మయ్య, గడ్డం నారాయణ, గడ్డం నాగయ్య, జోగొల్ల ప్రసాద్, బాబు ,మల్లె పూల శంకర్ ,మల్లె పూల మాధవ్, ఉషాపోల్ల శంకర్, స్వామి, శక్కర్ నగర్ సంఘం సభ్యులు నర్సింలు, అశోక్, రాజేష్, శివ, సాయిచంద్, భాను ప్రకాష్ పాల్గొన్నారు.

## ఎడపల్లి మండల విద్యాశాఖాధికారిగా నాగనాథ్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల ఇంచార్జి ఎంఈఓగా నాగనాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఎడపల్లి మండల ఇంచార్జి ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించిన రామారావు ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. ఇప్పటికే బోధన్ మండలంతో పాటు మరో 7 మండలాలకు ఇంచార్జి మండల విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎంఈఓ నాగనాథ్ కు ఎడపల్లి మండల ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు.దీంతో మొత్తం 9మండలాలకు ఇంచార్జి ఎంఈఓగా నాగనాథ్ విధులు నిర్వహించనున్నారు. ఎడపల్లి ఎంఈఓగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం బాధ్యతలు చేపట్టారు.ఈమేరకు మండల విద్యావనరుల కేంద్రంలో ఇంచార్జి ఎంఈఓ నాగనాథ్ ను పిఆర్టియు ఎడపల్లి మండల శాఖ అధ్యక్షుడు సాయిరెడ్డి, ప్రధానకార్యదర్శి తూప్రాన్ గోవర్ధన్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు సాయిలు, జోన్స్ రమేష్ , వెంకటేష్, ఎస్టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ ,మండల పిఆర్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ లింగా బాలేష్ , మహిళా ఉపాధ్యక్షులు నూర్జహాన్,యూనియన్ బాద్యులునరేందర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రామారావు, నాయకులు సన్మానించారు.

## చాకలి ఐలమ్మ ధైర్యాన్ని ఆవహించుకోవాలి




**ప్రముఖ కవి, తెలుగు ఉపాధ్యాయుడు గణపురం దేవేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చాకలి ఐలమ్మ వారసత్వం తెలంగాణ ఆడబిడ్డలది అని, ధైర్యం, సాహసం, శ్రమించే తత్వం తెలంగాణ మహిళలకు ఆభరణం అని, ఆమె ధైర్య సాహసాలను ఆవహించుకోవాలని ప్రముఖ కవి తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ అన్నారు. సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీడిత ప్రజలందరికీ చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ఒక స్ఫూర్తి అని, ఆమె జీవన ప్రయాణం గమనిస్తే కష్టాలలో ఉన్న మహిళలకు వాటిని విజయవంతంగా ఎదిరించే శక్తినిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజలందరికీ ప్రాతస్మరణీయురాలని విద్యార్థులు ఆమె జీవితచరిత్ర చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, ఎస్. గంగాధర్, టి. గోపాల్, మహమ్మద్ జావిద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ ఛాంబర్ ఇందూర్ వారోత్సవాలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జూనియర్ ఛాంబర్ ఇండోర్ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జూనియర్ ఛాంబర్ ఇందూర్ వారత్సోవాల్లో భాగంగా మొదటి రోజు జె సి ఐ ఇండియా పతాక ఆవిష్కరణ చేసి రోజువారీ కార్యక్రమాల బ్యానర్, పోస్టర్లను జె సి ఐ వీక్ కోఆర్డినేటర్ నయన్ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం పూర్వ అధ్యక్షుడు వెంకటరమణ గౌడ్, విజయానంద్, శ్రీహరి అధ్యక్ష కార్యదర్శులు కే. మనోజ్ కుమార్, వినోద్ నాయక్ జె సి ఐ వీక్ చైర్మన్ జైపాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెడిపోయిన రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలి

**రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి, విద్యుత్తు తీగలను పైకి బిగించాలి**

**భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లు అందుబాటులో ఉంచాలి**

**తగినంత లైటింగ్ తో పాటు గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలి**

**8 అడుగుల కంటే ఎత్తు ఉన్న భారీ విగ్రహాలను జానకంపేట మీదుగా వెళ్లేందుకు బదులుగా ఉమ్మెడలో నిమజ్జనం చేయాలి**

**నిర్దేశించిన మార్గం మీదుగానే శోభాయాత్ర జరపాలి**

**బాసర బ్రిడ్జి మార్గ పరిశీలనలో ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా కేంద్రంలోని దుబ్బ ప్రాంతం నుంచి శోభాయాత్ర ప్రారంభం కానుండగా, భారీ విగ్రహాలను నిమజ్జనం చేసే యంచ శివారులోని బాసర బ్రిడ్జి వరకు గల మార్గాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సి.పి కల్మేశ్వర్ పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అక్కడక్కడా చెడిపోయి ఉన్న రోడ్డును యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రోడ్లకు ఇరువైపులా అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను పైకి భిగించాలని సూచించారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ మీదుగా ఎనిమిది అడుగులకు పైబడి ఎత్తు కలిగిన విగ్రహాలను తరలించే వీలు లేకపోవడంతో ప్రత్యామ్నాయ మార్గంగా నందిపేట మండలంలోని ఉమ్మెడ గోదావరి పరీవాహక ప్రాంతాన్ని పరిశీలించారు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచాలని, తగిన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనోత్సవంలో ఏ చిన్న ప్రమాదానికి కూడా ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలన్నీ చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా బాసర బ్రిడ్జి వద్ద కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ, వినాయక నిమజ్జన శోభాయాత్రకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ శోభాయాత్ర నిర్వహించుకోవాలని హితవు పలికారు. ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా, నీటిలో మునిగి గల్లంతు కావడం, రోడ్డు ప్రమాదాలకు గురి కావడం వంటి ఘటనలు ఎక్కువగా జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్, ఫైర్, ఆర్ అండ్ బీ, ట్రాన్స్కో, పంచాయతీరాజ్, ఫిషరీస్ తదితర శాఖలన్నీ సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. జానకంపేట్ రైల్వే క్రాసింగ్ వద్ద హై వోల్టేజ్ విద్యుత్ లైన్ ఉన్నందున ఎనిమిది అడుగుల కంటే ఎక్కువ ఎత్తు కలిగిన భారీ విగ్రహాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిమజ్జనానికి తరలించాలని సూచించారు. ఈ మేరకు నందిపేట మండలం ఉమ్మెడ వద్ద కూడా నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బాసర బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా వన్ వే విధానాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. పోలీసులతో సమన్వయం చేసుకుని, వారి సూచనలు పాటిస్తూ, నిర్దేశించిన మార్గం మీదుగా శోభాయాత్ర జరపాలని గణేష్ మండపాల నిర్వాహకులను కలెక్టర్ కోరారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ కోటేశ్వర్ రావు, మున్సిపల్, ఆర్ అండ్ బీ, అగ్నిమాపక, ఫిషరీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్లలో న్యాయం జరగకుంటే మిలిటెంట్ ఉద్యమం చేయాల్సిందే

**చిన్న కులమని చిన్నచూపు చూస్తే ఉద్యమించి తడాఖా చూపిస్తాం**

**సంపన్నులకు 16 లక్షల కోట్లు మాఫీ చేసినట్లే బీసీలకు కుటుంబానికి రెండు లక్షలు రుణం ఇవ్వాలి**

**అత్యధిక జనాభా ఉన్న బీసీల కంటే అత్యల్ప జనాభా ఉన్న అగ్రవర్ణాలకే రాజ్యాధికారమా**

**బీసీల సదస్సులో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



బీసీల రిజర్వేషన్ల విషయంలో సరైన న్యాయం జరగకుంటే అవసరమైతే మిలిటెంట్ ఉద్యమం చేయక తప్పదని, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీలందరూ ఐకమత్యంగా ఉద్యమించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆర్మూర్ లోని పెర్కిట్ లో గల ఎమ్మార్ గార్డెన్ లో బీసీ సదస్సు ఉద్యమ నేత రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ఆర్. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చట్టసభలతో పాటు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు లేక బీసీలు రగులుతున్నారన్నారు. ప్రభుత్వం కళ్లు తెరిచే విధంగా అవసరమైతే మిలిటెంట్ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలకు న్యాయం జరగాలంటే ఉద్యమాలతోనే సాధ్యమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా సంపన్న వ్యాపార వర్గాలకు కేంద్ర ప్రభుత్వం 16 లక్షల కోట్లు మాఫీ చేసిందని గుర్తు చేశారు. వారికి మాఫీ చేసిన విధంగానే ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వం రూ.20 లక్షలు రుణ సౌకర్యం కల్పించి ప్రోత్సహించాలన్నారు. ఇకపోతే కామారెడ్డి డిక్లరేషన్ అమలు పరుస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీల రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఏమాత్రం లేదన్నారు. అదేవిధంగా చిన్న సామాజిక వర్గానికి చెందిన వారిని చిన్నచూపు చూస్తే ఉద్యమించి తమ తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. అనంతరం మరో ముఖ్య అతిథి విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ బీసీలు క్రమక్రమంగా రాజ్యాధికారాన్ని కోల్పోతున్నారని అసహనం వ్యక్తం చేశారు. బీసీల జనాభా 61 శాతం ఉంటే కేవలం 19 మంది బీసీ ఎమ్మెల్యేలు మాత్రమే ఉండటం చాలా బాధాకరమన్నారు. మూడు శాతం రెడ్డి సామాజిక వర్గం ఉంటే 43 మంది ఎమ్మెల్యేలు, వెలమ జనాభా 70 వేలు ఉంటే అందులో 13 మంది ఎమ్మెల్యేలు, కమ్మ సామాజిక వర్గాల నుంచి ఒక శాతం ఉంటే నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారని ఇది అగ్రవర్ణాల ఆధిపత్యమే అని స్పష్టమవుతుందన్నారు. అదేవిధంగా 41 శాతం జనాభా ఉన్న బీసీలకు రాజ్యాధికారం లేక అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజామాబాద్ గడ్డ విప్లవాల అడ్డా అని, ఈ ప్రాంతం నుంచే బీసీల ఉద్యమం ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా వ్యాపిస్తుందన్నారు. అనంతరం బీసీ నాయకుడు రాజారాం యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జంతువుల లెక్కలు తీసే ప్రభుత్వాలు బీసీల జనాభా లెక్కలు ఎందుకు సేకరించడం లేదని నిలదీశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లను దుర్మార్గంగా అణచివేస్తున్నాయని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కామారెడ్డి డిక్లనేషన్ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీసీలందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో రిజర్వేషన్ల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో బీసీ నాయకులు దేగం యాద గౌడ్, మైపాల్ యాదవ్, మోతే రామా గౌడ్, అశోక్ గౌడ్, కొండవీటి శ్యాంప్రసాద్, భాస రాజేశ్వర్, సుధాకర్ పటేల్, మందుల పోశెట్టి, వీరకుమార్, రాజేందర్, శ్రీధర్, షాహిద్, ప్రకాష్ గౌడ్, అరుణ జ్యోతి, లక్ష్మీనారాయణ గౌడ్, ఎస్. ఆర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతో 10నెలల పెన్షన్ పోయింది



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పదినెలల పెన్షన్ ను కోల్పోయిన సంఘటన ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో వెలుగు చూసింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని పోచారం గ్రామానికి చెందిన తాడెం సాయమ్మ భర్త 2023 అక్టోబర్ నెలలో మరణించారు. అనంతరం భర్త పెన్షన్ ను బార్యకు వితంతు పెన్షన్ గా మార్చగా 2024 జనవరిలో తాడెం సాయమ్మ కు వితంతు పెన్షన్ మంజూరయింది. ఈ పెన్షన్ పోచారం గ్రామం పెన్షన్ జాబితాలో కాకుండా జానకంపేట్ గ్రామ జాబితాలో చేర్చారు. ఇలా తాడెం సాయమ్మ పేరు మీద మూడు నెలలగా వితంతు పెన్షన్ వచ్చింది. ఈ పెన్షన్ తీసుకొనే వారు లేక మంజూరయిన పెన్షన్ ను అధికారులు తిరిగి పంపించారు. తాడెం సాయమ్మ తమ స్వగ్రామ మైన పోచారం గ్రామ జాబితాలో తన పేరు కోసం ప్రతీనెల వెతుకుతుంది.అయినా పెన్షన్ జాబితాలో పేరు రావడంలేదని సాయమ్మ కుమారుడు ఇస్తారి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విచారించగా సాయమ్మ పేర ఫెన్షన్ వచ్చిందని, తీసుకోక పోవడంతో పెన్షన్ తిరిగి వెళ్లి పోయిందని అధికారులు సమాదానం ఇవ్వడంతో ఆదారాలతో సాయమ్మ కుమారుడు ఇస్తారి మంగళవారం ఎడపల్లి ఎంపిడిఓను నిలదీశారు. తాడెం సాయమ్మకు 2024 జనవరిలోనే పెన్షన్ మంజూర యిందని పెన్షన్ గురించి ఎన్నిసార్లు అడిగినా రాలేదని ఎందుకు అబద్ధం చెప్పారని నిలదీశారు. పైగా తన తల్లి స్వగ్రామం పోచారం అయితే జానకంపేట్ గ్రామ జాబితాలో ఎందుకు చేర్చారని నిలదీశారు. జానకంపేట్ గ్రామ జాబితాలో తన తల్లి పేరు వుంటే అక్కడ తీసుకోవాలని ఎందుకు చెప్ప లేదని ఆయన ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన ఎంపిడిఓ శంకర్ తాడెం సాయమ్మ పెన్షన్ తిరిగి రప్పించడానికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి మూలంగా తన తల్లి పదినెలల పెన్షన్ కోల్పోవలసి వచ్చిందని ఈ విషయమై తాను జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తానని తాడెం సాయమ్మ కుమారుడు ఇస్తారి తెలిపారు. మంజూరైన వితంతు పించన్ మంజూరు కాలేదంటూ అధికారులు నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడమే గాక ఒక గ్రామ జాబితాలో చేర్చాల్సిన వితంతురాలు పెన్షన్ను మరో గ్రామ జాబితాలో చేర్చడం, గత పదినెలలుగా మండల కార్యాలయం చుట్టు తిరుగుతూ పించన్ కోసం వాకబు చేస్తున్నా, రాలేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడం కారణంగా ఓవితంతురాలు



## బోధన్‌లో శిశువు అదృశ్యం

**శిశువు శరీర అవయవాలు లభ్యం**

టైమ్స్ ఆఫ్ వార్త- బోధన్

బోధన్ పట్టణంలో శిశువు అదృశ్యమైనట్లు పట్టణ ఠాణా సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహిళ యాచకురాలు పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ ప్రాంతంలో సోమవారం రాత్రి తన పదినెలల పాపతో నిద్రపోయింది. రాత్రి 11గంటల సమయంలో బాధిత మహిళ బహిర్భూమికి వెళ్లి తిరిగి వచ్చే వరకు తన బాబు కనిపించడంలేదని భాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం స్థానిక కొత్త బస్టాండ్ డిపో ప్రాంగణంలో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది కొన్ని శిశువు శరీర అవయవవాలను గుర్తించి ఫోరెన్సిక్ పరీక్షకు పంపించినట్లు సీఐ తెలిపారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 11-09-2024


## వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రజలకు సూచించారు. మండపం నిర్వాహకులు వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. మంగళవారం బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో బోధన్ సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళవారం సందర్శించారు. అనంతరం శక్కర్ నగర్ రామాలయం, రాకాసిపేట్ లోని భీముని గుట్ట వద్ద, సాయిబాబా ఆలయంలో గల వినాయక మండపాలలో గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద తగు జాగ్రత్తలు చేపడుతూ భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండగను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. వినాయకుల నిమజ్జనం శోభయాత్రలో ఎవరికి ఇబ్బంది కలగకుండా, గొడవలకు తావివ్వకుండా శాంతియుతంగా గణనాథుల నిమజ్జనం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సంధ్య దామోదర్, టీపీసీసీ డెలిగేట్ బి.గంగాశంకర్, తహసీల్దార్ విట్ఠల్, ఏసీపీ శ్రీనివాస్, సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, నాయకులు తూము శరత్ రెడ్డి, దాము, హరికాంత్ చారి, నాగేశ్వరరావు, విష్ణు వర్ధన్ రెడ్డి, గుండేటి రాములు, మహేష్, తదితరులున్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ధన్ పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వినాయక నగర్ విగ్రహాల పార్క్ వద్ద ఐలమ్మ విగ్రహానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు... ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో దొరలు, భూస్వాములు, పెత్తం దారులు బడుగు, బలహీన వర్గాల ప్రజలను వెట్టి చాకిరీ చేపిస్తు బానిసలుగా చూస్తున్న రోజుల్లో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నేవాడిదే భూమి అంటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విస్నూర్ దేశ్ ముఖ్ ను ఎదిరించిన తెలంగాణ వీర వనిత సాకాలి ఐలమ్మ అని అన్నారు. రాణి రుద్రమ్మ పౌరుషాన్ని పాలు పంచుకున్న ఓరుగల్లు ముద్దు బిడ్డ సాకాలి ఐలమ్మ ఆనాడు ఆమె పండించిన పంటను దొర గుండాలు అక్రమంగా తీసుకెళ్తుంటే ఎదురు తిరిగి గుండాలను తరిమి కొట్టిన ఆమె విజయం తెలంగాణలో భూ పోరాటానికి నాంది పలికేలా చేసిందని అన్నారు. సాకాలి ఐలమ్మ స్ఫూర్తి నేటి మహిళా లోకానికి ఆదర్శం అని, ఆడది అంటే అబల కాదు ఆది పరశక్తి అని రుజువు చేసిన దీర మహిళా సాకాలి ఐలమ్మ అని అన్నారు. ఆడవాళ్లు అంటే వంటింటి కుందేళ్లు అనుకునే సమాజంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ మహిళా రిజర్వేషన్ బిల్ తెచ్చి యావత్ మహిళా లోకాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో బిజెపి పనిచేస్తుందని అన్నారు. నేటి మహిళలు సాకాలి ఐలమ్మ, రాణి రుద్రమ్మ, ఝాన్సీ రాణి లాంటి వీర వనితల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలను అవరోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ ప్రవంతి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్, ఆనంద్, పవన్, కిరణ్, భూమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉమ్మడి జిల్లాల సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ సెలక్షన్స్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12న నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సబ్ జూనియర్ బాలుర జిల్లా జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గంగ మోహన్ చక్రు, పింజ సురేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 12న ఆర్మూర్ లోని పెర్కిట్ లో గల నవ్య భారతి గ్లోబల్ స్కూల్ విశాఖ నగర్ లో ఈ ఎంపికలు ఉంటాయన్నారు. ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేసి ఈనెల 14, 15 తేదీలలో హనుమకొండ లోని జే ఎన్ స్టేడియంలో జరగబోయే 38వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాయ్స్ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ కు పంపుతామన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనే క్రీడాకారులు 01-01-2009 నుంచి 01-01-2011 మధ్య జన్మించి ఉండాలన్నారు. తమ జనన ధ్రువీకరణ పత్రంతో ఈనెల 12న ఉదయం 11 గంటలకు నవ్య భారతి గ్లోబల్ స్కూల్ విశాఖ నగర్ పెర్కిట్ లో జిల్లా హ్యాండ్బల్ సంఘం కోశాధికారి గట్టడి రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు కొంద్ర అంజుకు రిపోర్ట్ చేయాలన్నారు. మిగతా వివరాల కోసం 96425 35535 నంబర్ కు ఫోన్ చేసి సంపాదించాలన్నారు.

## చిట్యాల ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం



### ఐలమ్మ వర్ధంతిలో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చిట్యాల ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి ఈ తరానికి ఆదర్శం అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. చిట్యాల ఐలమ్మ దున్నేవాడికే భూమి దక్కాలని, కష్టం చేసి పండించిన రైతుకు పంట మిగిలాలని నాటి దొరలు, జాకీర్దారులు, విస్నూర్ రామ్ చంద్రారెడ్డి లాంటి భూస్వాములు చేసే అరాచకాలు, దౌర్జన్యాలను, వెట్టిచాకిరిని వ్యతిరేకించటంతో పాటు వారు మద్దతిస్తున్న నిజాం నిరంకుశ రాచరిక పరిపాలనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కమ్యూనిస్టుల నాయకత్వంలో ఏర్పడిన సంఘం ఆంధ్ర మహాసభ పేరుతో ప్రజలను సమీకరించి దొరలను ఎదిరించి తమ పంటను తాము స్వాధీనం చేసుకొని ఎదుళెడ్డి నిలిచిన వీర వనిత అని అన్నారు. వాడికి భూమి కావాలని భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మ కీలక పాత్ర వహించారని ఆనాటి ఆమె స్ఫూర్తి నేటి యువతరానికి ఎంతో ఆదర్శప్రాయంగా ఉంటుందని, ఆమె 39వ వర్ధంతి సందర్భంగా చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిజాం రాజుకు తెలంగాణలో ఉన్న దొరలు భూస్వాములు అంట కాగుతూ పేదలు బడుగు బలహీన వర్గాల ప్రజల పైన దౌర్జన్యాలు అరాచకాలు చేయటాన్ని సహించలేని అనేకమంది పేదలు కుల, మత ప్రాంతీయ విభేదాలను విడనాడి ఐక్యంగా పోరాడటంతో ఎలా ది గ్రామాలు విముక్తి చెందాయని అక్రమంగా భూస్వాములు కాజేస్తున్న భూములు పేదలకు దక్కాయని స్ఫూర్తితోనే ఇప్పటికీ కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, నాయకులు కటారి రాములు, నాయక్ వాడి శ్రీనివాస్, రఫిక్, పండరి తదితరులు పాల్గొన్నారు.

## ఏషియన్ యూనివర్సిటీ మహిళల సాఫ్ట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారులు



### భారత మహిళ జట్టులో మమత, ఇందు, రాణి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఏషియన్ యూనివర్సిటీ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారిణీలు ఎంపికయ్యారు. జూలై 28 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో జరిగిన భారత యూనివర్సిటీ మహిళల సాఫ్ట్ బాల్ జట్టు మొదటి శిక్షణ శిబిరం ఎంపిక పోటీలలో గూగులోత్ మమత, అజ్మీర ఇందు, లకావత్ రాణి పాల్గొని 2వ శిక్షణ శిబిరానికి ఎంపికై ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 5 వరకు మహారాష్ట్రలోని జల్గవ్ జిల్లాలో చత్రపతి శివాజీ మహారాజ్ స్టేడియంలో జరిగిన పోటీల్లో పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచి భారత యూనివర్సిటీ తుది జట్టుకు ఎంపికయ్యారు. దీంతో అక్టోబర్ 15 నుంచి 19 వరకు తైవాన్ దేశంలోని తైచుంగ్ లో జరగనున్న 4వ ఏషియన్ యూనివర్సిటీ ఉమెన్ సాఫ్ట్ బాల్ ఏషియా కప్ - 2024 పోటీలలో పాల్గొననున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్మూర్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో భారత యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికైన గూగులోత్ మమత, అజ్మీర ఇందు, లకావత్ రాణి ని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ బద్దం లింగారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాఫ్ట్ బాల్ మహిళా యూనివర్సిటీ జట్టుకు ముగ్గురు జిల్లా క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో ఒలంపిక్స్ క్రీడల్లో పాల్గొనేలా జిల్లా క్రీడాకారులకు శిక్షణను ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్ గౌడ్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిలు మర్కంటి సుజాత, చిప్ప నవీన్, కోచ్ ఈ. నరేష్, సీనియర్ ఉపాధ్యాయులు సాయిలు, క్రీడాకారుల తల్లిదండ్రులు అజ్మీర శ్రీనివాస్, గూగులోత్ రాజు పాల్గొన్నారు.

## బెల్ట్స్ టైలు బ్యాడ్జ్‌లు పంపిణి



టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్

బెల్ట్స్ టైలు బ్యాడ్జ్ లను మాక్లూర్ మండల చిన్నపూర్ మాజీ సర్పంచ్ పంపిణి చేశారు. పాఠశాల విద్యార్థులకు,స్థానిక మాజీ సర్పంచ్ పి. లక్ష్మి గంగారెడ్డి తన స్వంత ఖర్చులతో 8. వేల రూపాయల విలువగల టైలు, బెల్ట్ లు, బ్యాడ్జ్ లను, ఉచితంగా అందించారు. ఈ సందర్భముగా లక్ష్మి గంగారెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు, గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా చదివి, ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించి కన్నతల్లి తండ్రులకు, గ్రామానికి,చదువు నేర్పిన గురువులకు,మంచి పేరు తేవాలని అన్నారు. వితరణ చేసిన లక్ష్మి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అభినందించారు. కార్యక్రమములో వీరితోపాటు విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ తండ్రి శ్యామ్ రావు అంత్యక్రియలలో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. సుజాత సూర్యవంశీ తండ్రి మాణిక్ రావు సోమవారం రాత్రి అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ మహాజన నేత మందకృష్ణ మాదిగ మంగళవారం బెల్లాల్ గ్రామంలో నిర్వహించిన మాణిక్ రావు అంత్యక్రియలకు హాజరై పాడెను మోశారు. సుజాత సూర్య వంశీ తండ్రి అకాల మరణం పట్ల ఆయనకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి మనోధైర్యాన్నిచ్చారు. ఎంఎస్పి జాతీయ నాయకులు మాణికోళ్ల గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి లసింగరి భూమయ్య మాదిగ, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు పద్మ, సావిత్రి మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ, బోధన్ పట్టణ అధ్యక్షులు తాడెం అబ్బయ్య మాదిగ, సీనియర్ నాయకులు గంధమాల చంద్రయ్య మాదిగ, జాదవ్ ఫకీర నాయక్, స్వప్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే ధన్పాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్య నారాయణ గుప్త పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. హమాల్ వాడి గాంధీ గణేష్ మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన హెూమం, అన్నదానం పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు సనాతన ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజం యువతి, యువకులు చిన్నా రులంతా కలిసి భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువుగా గర్వించదగ్గ విషయం అన్నారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్ లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చినా హిందువులంతా ఐక్యతతో జాయిం చాలి అన్నారు. హిందువుల పై జరుగుతున్న దాడులను దృష్టిలో పెట్టుకొని హిందువులంత ఏకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ, 35వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, కాంగ్రెస్ నాయకుడు విక్కీ యాదవ్, ఎర్రం గంగాధర్, రంజిత్, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, హరీష్, బాబీసింగ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ బియ్యం డెలివరీ విషయంలో మిల్లర్లు ఆలస్యం చేయరాదు

### మిల్లర్ యాజమాన్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి



జిల్లాలోని సిఎంఆర్ బియ్యం డెలివరీ విషయంలో మిల్లర్లు అలసత్వం వీడాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మిల్లర్ల యజమానులను ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలోని సిఎంఆర్ బియ్యం డెలివరీ ఆలస్యం చేస్తున్న మిల్లర్లతో జిల్లా అదనపు కలెక్టర్ మెదక్ వెంకటేశ్వర్లు సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎంఆర్ బియ్యం డెలివరీ లో ఆలస్యం చేస్తున్న మిల్లర్లకు సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయాలన్నారు జిల్లాలోని మిల్లులకు వానాకాలం ధాన్యం 2,68,777 టన్నులు కేటాయించటం జరిగింది అని ఇందుకు గాను మిల్లరూ అందజేయాల్సిన 1,80,741 టన్నుల బియ్యంకు గాను ఇప్పటివరకు 1,46,858 టన్నుల బియ్యం, 81.30% పూర్తి అయ్యిందని, ఇంకనూ పూర్తి చేయాల్సిన 33,883 టన్నులను ఈ నెల ఆఖరు వరకు మాత్రమే గడువు ఉన్నందున త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యాసంగి సీజన్ 2023-24 కి గాను 2,52,013 టన్నుల ధాన్యం కేటాయించటం జరిగింది అని ఇందుకు గాను 1,70,777 టన్నుల బియ్యం రావాల్సి ఉందని, ఇందుకు గాను 54961 టన్నుల బియ్యం డెలివేరీ చేశారని, 32.18% మాత్రమే పూర్తి అయ్యిందని మిగితా బియ్యం 1,15,816 టన్నులు గడువు లో రికవరీ చేసేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాధికారిని ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా పౌర సరఫరాల అధికారి సురేశ్ రెడ్డి, జిల్లా మేనేజర్ హరి కృష్ణ, జిల్లా రా మిల్లర్స్ అధ్యక్షులు వీరేశం మరియు మిల్లర్లూ పాల్గొన్నారు.

## నలుగురు వ్యోమగాములతో నింగిలోకి దూసుకెళ్లిన 'పొలారిస్ డాన్'

ఫ్లోరిడా: నలుగురు వ్యోమగాములతో స్పేస్ ఎక్స్ అనే ప్రైవేట్ అంతరిక్ష సంస్థ 'పొలారిస్ డాన్' అనే వ్యోమనౌకను మంగళవారం నాసాకు చెందిన ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించింది. ఓ ప్రైవేట్ సంస్థ ద్వారా వ్యోమగాములు 'స్పేస్ వాక్' చేసి చరిత్ర సృష్టించనున్నారు. ఈ సాహస యాత్ర(మిషన్) ఆరు రోజులది. ఇద్దరు వ్యోమగాములు ప్రైవేట్ సంస్థ నిర్వహించే స్పేస్ వాక్ ను ప్రపంచం చూడనున్నది. ఈ 'స్పేస్ వాక్' మూడో రోజున జరుగనున్నది. ప్రపంచ సంపన్నుడు అయిన ఎలన్ మస్క్ కంపెనీ నలుగురు వ్యోమగాములను భూ కక్ష్య(ఎర్త్ స్ ఆర్బిట్)లోకి పంపుతోంది. వ్యోమగాములు కంపెనీ 'క్రూ డ్రాగన్ క్యాప్సుల్' ద్వారా ఈ రోదసి యాత్ర చేస్తున్నారు. పొలారిస్ ప్రోగ్రామ్ తాలూకు మూడు మిషన్స్ లో



'పొలారిస్ డాన్' మొదటిది. ఇక క్రూ డ్రాగన్ క్యాప్సుల్ ను 'రెసిలెన్స్' అని పిలుస్తున్నారు. అయితే ఈ మిషన్ అంతర్జాతీయ రోదసి స్టేషన్(ఐఎస్ఎస్) తో డాక్ కాబోదు. భూకక్ష్య 1367 కిమీ. చుట్టూ వ్యోమగాములు భ్రమణం చేస్తారు. అంతర్జాతీయ రోదసి కేంద్రం నుంచి భూమికి దాదాపు 400 కిమీ. దూరం. కాగా దీనికి మూడు రెట్ల మేరకు ఈ రోదసి మిషన్ ఉండబోతుంది. ఈ రోదసి యాత్రలో బిలియనీర్ జరేడ్ ఇస్సాక్మన్, స్పేస్ ఎక్స్ ఇంజనీర్లు సరా గిల్లీస్, అన్నా మీనన్, అమెరికా వైమానిక దళం మాజీ పైలట్ స్కాట్ పొటీట్ పాల్గొంటున్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
11-09-2024


## గిరిరాజ్ కాలేజ్‌లో బ్యాక్ లాగ్ ప్రాక్టీకల్స్ ఎగ్జామ్స్‌ను మళ్ళీ నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గిరిరాజు కళాశాలలో బ్యాక్ లాగ్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ తిరిగి నిర్వహించాలని పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గిరిరాజ్ కాలేజ్ కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ భారత్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు జిజి కళాశాలలో డిగ్రీ విద్యార్థులు గత సంవత్సరం 5, 6వ సెమిస్టర్ విద్యార్థులు కొంతమంది ప్రాక్టికల్స్ రాకపోవడంతో రికార్డ్స్ సబ్మిట్ చేయకపోవడం వలన మెమోలలో ఫెయిల్ చూయిస్తున్నాయని, విద్యార్థులు పై చదువులు పీజీ, ఇతర ఎంట్రెన్స్ ఎగ్జామ్ లలో ఉత్తీర్ణులయ్యారు కానీ కళాశాలలో ప్రాక్టికల్స్ రాయనందువలన, రికార్డ్స్ సబ్మిట్ చేయకపోవడం వలన వారి మెమోలలో ఫెయిల్ అని పడిందన్నారు. కావున ఎవరైతే ప్రాక్టికల్స్ రికార్డు సబ్మిట్ చేయని విద్యార్థులు ఉన్నారో వారి భవిష్యత్తు పై చదువుల రీత్యా విద్యార్థులకు మళ్లీ ఒక అవకాశం కల్పించి వారికి ప్రాక్టికల్స్ పరీక్షలు మళ్ళీ నిర్వహించాలని, బ్యాక్ లాక్ ఎగ్జామ్స్ నిర్వహించలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, కార్యదర్శి ప్రిన్స్, నాయకులు దేవిక, వంశీ, మనోజ్, నిఖిల్ తదితరులు పాలుగోన్నారు.

## చాకలి ఐలమ్మ.. నీపోరాటం మరువలేమమ్మా..

### భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన దీరవనిత

### గడీల దొరలను గడగడలాడించిన గొప్ప పోరాట యోధురాలు

### తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





చాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గౌ.శ్రీ మందుల సామేల్ గారు, తుంగతుర్తి మండలం,వెంపటి గ్రామంలో తెలంగాణ నైజాం రాజులకు దొరలకు వ్యతిరేకంగా పోరాడి దొర గడీలను బద్దలు కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు వివిధ మండలాల నుంచి వివిధ గ్రామాలనుంచి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజాకార్లనూ ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ



### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ అఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. చాకలి (చిట్యాల) ఐలమ్మ అని కలెక్టర్ రాహుల్ రాజ్ కొని యాడారు. మంగళ వారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్ధంతిని, జయంతి వేడుకలను కూడా అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యం పోరాడిన న వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువు కాలువలో పడి వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్



ప్రమాదవశాత్తు చేరువు కాలువలో పడి వ్యక్తి మృతి చెందాడు.కుటింబీకులు పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... మాదాపూర్ గ్రామానికి చెందిన గోపాయి రాజుకి పెండ్లి జరిగిన కొన్ని రోజులకు కుటుంబ కలహాలతో భార్య వెళ్లిపోవటముతో తాగుడికి బానిసయినాడు. మంగళావారం తగిన మైకంలో చెరువు వైపు,కాలువ వెంబడి వెళుతుండగా ప్రమాద వశాత్తుకాలువలో పడి మృతిచెందాడిని పోలీస్ లు తెలిపారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## దైవభక్తి మానవత్వం చాటుకున్న పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:





కష్టాల్లో ఆపదలో ఉన్న పేదవారిని అందుకోవడమే కాకుండా పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి దైవభక్తిని చాటుకున్నారు. మంగళవారం గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని మైలారం, రాయపర్తి, పెరికవేడు, గణేష్ కుంట తండా, రావుల తండా, విద్యానగర్ తండా గ్రామాలలో మొత్తం గాను 32 మండపాలలోనీ గణపతులకు రూ.5016వేల రూపాయల చోప్పున చందాలు అందజేశారు. మొత్తంగా అన్ని కలిపి రూ.4,50, 000 లక్షల రూపాయలను 32 గణపతి మండపాల నిర్వాహకులకు అందజేశారు. దింతో గణపతి కమిటీల నిర్వహకులు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..చిన్నతనంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి నిర్వహించుకునే వాళ్ళమని అన్నారు. అనంతరం ఇటీవల కాలంలో మైలారం గ్రామస్తుడు రోడ్డు ప్రమాదానికి గురైన చిర్ర మహేందర్ ను పరామర్శించి, అతని ఆరోగ్య విషయాలు తెలుసుకుని, అతనికి రూ.5వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి అమ్మిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, కోల సంపత్, గబ్బెట బాబు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులని దర్శించుకుని ప్రత్యేక పూజలు

## నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త – తిరుమలగిరి



శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్, ఆదర్శనగర్, క్రాస్ రోడ్డు పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ గణనాథులని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వదించారు.ఆ విగ్నేశ్వ రుడు నియోజకవర్గ ప్రజలందరికీ సుఖ సంతోషాలు, శాంతి సౌభాగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘు నందన్ రెడ్డి, కే శోభన్ బాబు ,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు దుపటి రవీందర్, యాకోబు నాయక్ ,తెడ్డు భాస్కర్, బర్ల వెంకన్న, ఎండి శకిల్, యాకూబ్ పాష,మొడేపు సురేందర్, కందుకూరి బాబు ,అనగందుల మల్లేష్, బత్తుల శ్రీదర్, వీరయ్య,కారుపొత్తుల నరేష్, త్రిశూల, నాని తదితరులు పాల్గొన్నారు.

## రవితేజ గణేష్ మండలిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే బీగాల

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని పోచమ్మ గల్లిలో గల రవితేజ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద 63 అడుగుల మట్టి గణపతి మండపాన్ని నిజా మాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నిజామాబాద్ అర్బన్ లో కొలువుదీరిన గణనాథుల ఆశీర్వాదం ప్రజలకు ఉ ండాలని కోరారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి రైతన్నలు ఆనందంతో గడపాలని గణపతిని ప్రార్థిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, సుదాం రవిచందర్ సత్యప్రకాశ్, దండు శేఖర్, కార్పొరేటర్ ధర్మపురి, విక్రమ్ గౌడ్, తడ్కల్ శ్రీను, గాండ్ల లింగం, రవితేజ గణపతి యూత్ సభ్యులు నీలగిరి రాజు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి


టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు చాకలి ఐలమ్మ గురించి మాట్లాడారు, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శమనీ తెలిపారు. అనంతరం మున్సిపల్ పరిధిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, మంజూరైన ధోబి ఘాట్ పనులు వెంటనే పూర్తి చేయాలని, సంఘం నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గోపాల్ మాచర్ల ఉప్పలయ్య, శ్రీనివాస్, పాక వెంకన్న, లక్ష్మీనారాయణ, డి.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలు పార్టీ సభ్యత్వ నమోదును ఉద్యమంలా చేపట్టి విజయవంతం చేయాలి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట



వరంగల్ జిల్లా వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమంను సెప్టెంబరు 9వ తేది నుండి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ ప్రారంభించారనీ అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బీజేపీ పార్టీ నేతలు కార్యర్తలతో కలిసి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని వివరిస్తూ, భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం నరేంద్రమోడీ నాయకత్వంలో గత పది సంవత్సరాలుగా భారతదేశ అభివృద్ధి కోసం నిరంతరం చేస్తున్న కృషిని వివరిస్తూ, ప్రజలను ఉత్సాహపరుస్తూ భాజపాలో సభ్యులుగా నమోదు చేసే విధంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పని చేయాలని మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలు కూడా ఈ విషయాన్ని భారతదేశం కోసం బిజెపి అనే నిదానాన్ని గుర్తించాలని భారతీయ జనతా పార్టీ పుట్టిందే దేశం కోసం, ప్రజల కోసమని భారతీయ జనతా పార్టీ ఏ ఒక్క కుటుంబ పార్టీ కాదని, భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలే నిర్ణేతలని తెలిసే విధంగా ప్రజలకు వివరించి, పెద్ద ఎత్తున ప్రజలను చైతన్యం చేసి, ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీలో సభ్యులు కావాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు సులువు అవుతుందని ప్రజలు భారతీయ జనతా పార్టీకి మద్దతు పలకడానికి సిద్ధంగా ఉన్నారని వారిని కలిసి ప్రజలను చైతన్యపరిచి పార్టీలో చేర్చుకొని పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారతదేశ అభివృద్ధి కోసం పనిచేసే భారతీయ జనతా పార్టీని ప్రజలు గుర్తించి 8800002024 నెంబరుకు కాల్ చేసి, భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులుగా చేరాలని విజ్ఞప్తి చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం వల్ల గత పది సంవత్స రాలుగా భారతదేశం సుభిక్షంగా ఎటువంటి అల్లర్లు లేకుండా కర్ఫ్యూలు ఇబ్బందులు లేకుండా ఉండడం వల్ల నరేంద్రమోడీ నాయకత్వం విలువలు ప్రజలకు తెలుసునని, ప్రపంచమంతా కరోనా వ్యాధితో విలవిలలాడిన భారతదేశంలో దాన్ని తట్టుకొని, నరేంద్రమోడీ నాయకత్వంలో దీటుగా ఎదుర్కొని, గత నాలుగు సంవత్సరాలుగా 80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తూ, ముందుకు సాగుతున్న నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని బలపరచాలని అన్నారు. రైతులకు మేలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం వల్ల ఎంతోమంది పేద రైతులు లబ్ధి పొందుతున్నారని, ఫసల్ బీమా యోజన పథకం వల్ల ఎంతో మంది రైతులకు లాభం జరుగుతుందని, ఇటీవల తెలంగాణలో ఏర్పడిన వరద బాధితుల కోసం కూడా కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించిందని ఇక్కడున్న ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు మరిచి, డబ్బాలు కొట్టుకోవడం కోసం మాత్రమే కొన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజలను మోసం చేస్తుందని దీనివల్ల ప్రజలకు ఎటువంటి న్యాయం జరగదని గుర్తించి ప్రజలు భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేరి నరేంద్రమోడీ నాయకత్వాన్ని బలపరచాలని మహేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రుద్రమ నగరంలో

## కన్నుల పండువగా కుంకుమార్చన

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

వరంగల్ మహానగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేట, గవిచర్ల రోడ్డులోని రుద్రమనగర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల సందర్భంగా నాలుగవ రోజు మంగళ వారం మంగళగౌరీ కుంకుమార్చన పూజ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మం వెళిదే భార్గవ్ శర్మ ఆధ్వర్యంలో మంగళ గౌరీ కుంకుమార్చన సాంప్రదాయ పద్ధతిలో పూజ ను ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో మహిళలు 50 మంది సాంప్రదాయ పద్ధతిగా కుంకు మ పూజలో పాల్గొని, మంగళగౌరీ అమ్మవారిని స్మరిస్తూ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్రమనగర్ గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

TIMES OF VARTHA (11-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/11/2024 6:37 AM Page 9





# ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు



**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, రజక సంఘం అధ్యక్షుడు మునుకుంట్ల సూరయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాజరిక నియంతృత్వం రాజ్యమేలుతున్న గడ్డు రోజులలో పోరాటం చేసి తన హక్కును సాధించుకున్న దీరశాలి ఐలమ్మ అని ఆమె పోరాట పటిమను, ధైర్య సాహసాల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలోత్ వెంకన్న, మాజీ నీటి తిరువా చైర్మన్ తక్కలపల్లి ఉపేందర్ రావు, మాజీ దేవస్థానం చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు, మాజీ వార్డు సభ్యులు పిట్టల రాజు, సీనియర్ నాయకులు కక్కర్ల ఆగయ్య, మూల లచ్చయ్య, మునుకుంట్ల రాజేష్, గద్దల పూర్ణచందర్, నాంపల్లి హరీష్, నిమ్మనబోయిన సదానందం, తాటికాయల కృష్ణంరాజు, గోనే అనిల్ కుమార్, సామాజిక కార్యకర్త బిట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో వరద బాధితులకు అండగా ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అమ్మని ఫౌండేషన్..

### అమ్మ నీ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అమ్మని మలుగు, వారి బృందం నకు ప్రత్యేక అభినందనలు : ఎమ్మెల్యే రాందాస్ మాలోత్





**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**
ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో విపరీతమైన ఆస్తి నష్టం అక్కడక్కడ ప్రాణ నష్టం కూడా సంభవించింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వ యంత్రాంగాలు చేస్తున్న సహాయానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోని స్వచ్ఛంద సంస్థలు తోడై బాధితులకు అండగా నిలవడం అభినందనీయం. ఈ క్రమంలో హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అమ్మని ఫౌండేషన్ వరద బాధితులకు అండగా నిలబడటానికి స్వయంగా రంగంలోకి దిగి ఆపన్నులకు సహాయం హస్తం అందించారు. అమ్మ నీ ఫౌండేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ అమ్మని మలుగు వారి బృందంతో గత నాలుగు రోజులుగా విజయవాడ మహబూబాబాద్ ఖమ్మం వైరాలలో వరద బాధితులకు ఆపన్న హస్తం అందించారు. గత మూడు రోజులుగా విజయవాడ ఖమ్మం మహబూబాబాద్ లలో వరద బాధితుల చెంతకు వెళ్లి స్వయంగా నిత్యవసర వస్తువులు దుప్పట్లు తదితర అవసరాలను అందజేశారు. దీనిలో భాగంగా మంగళవారం వైరా నియోజకవర్గంలో అమ్మనీ ఫౌండేషన్ వారి సహాయ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ మాలోత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మని ఫౌండేషన్ చైర్మన్ అమ్మని మలుగు, ఆమె బృందానికి అభినందనలు తెలియజేశారు. హైదరాబాదు నుండి వచ్చి వరదల కారణంగా సర్వం కోల్పోయి నిరాశ్రయులైన వారికి అమ్మని మలుగు ఒక తల్లిలా అండగా నిలబడ్డారని ప్రశంసించారు. నిరాశ్రయులైన బాధితులకు, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు బ్రెడ్లు బిస్కెట్లు వాటర్ బాటిల్లు అందజేశారు. మానవసేవే మాధవ సవ అని నమ్మే ప్రతి ఒక్కరూ ఇటువంటి ఆపత్కాలంలో బాధితులకు అండగా నిలబడటం నిజమైన మానవీయత అనిపిస్తుందని ఎమ్మెల్యే రామచంద్ర మాలోత్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమ్మని ఫౌండేషన్ బృందానికి చెందిన వెంకటరెడ్డి, అక్బర్, చంద్రశేఖర్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

# మేడారం జాతర బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ మహిళా నాయకురాలు పుర్రి స్వరూప, అలియాస్ సంధ్య డిమాండ్



**టైమ్స్ఆఫ్ వార్త-ములుగు:**
మేడారం జాతర కాంట్రాక్టు పనులకు సంబందించిన బిల్లులు వెంటనే చెల్లించాలనీ బిఆర్ఎస్ ములుగు జిల్లా సీనియర్ మహిళా నాయకురాలు పుర్రి స్వరూప డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గతంలో టీడీపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఫిబ్రవరిలో జాతర జరిగితే, మార్చి నెలలో బిల్లులు చెల్లించేవారు. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిప్యూటీ సీఎం మొదటి సంతకం చేసినా కూడా ఇంతవరకు మేడారం జాతర బిల్లులు ఎందుకు చెల్లించడం లేదో...? చెప్పాలని డిమాండ్ చేశారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితిలో కూడా కెసిఆర్ పనులు జరిగిన నెల రోజుల్లోనే బిల్లులు చెల్లించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ రెండూ ఒకటే కాబట్టి, బీజేపీ నాయకులు పట్టించుకోలేదని, కాంట్రాక్టర్ లకు బిల్లులు రాక, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక కాంట్రాక్టర్ లు ఇంటి బయటకు రాలేని పరిస్థితి ఉందని, ఇంకా కొన్ని నెలలు ఐతే కాంట్రాక్టర్ల ఆత్మహత్యలు కూడా చూడాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విడుదల ఐన జాతర బడ్జెట్ ఎటుపోయిందో...? చెప్పాలని డిమాండ్ చేశారు. అసలే మేడారం నామినేటెడ్ పనులు పెర్సంటేజ్ లకు అమ్ముకున్న నాయకులు బిల్లుల విషయంలో 30 పెర్సంటేజ్ ఇస్తనే బిల్లులు చేస్తామ అన్నట్టు వ్యవరించడం చాలా దగా అని విమర్శించారు.

# భూ పోరాటానికి నాంది పలికిన దీరవనిత చాకలి ఐలమ్మ

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి




**టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:**
భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె చేసిన పోరాటం మనందరికీ స్ఫూర్తినిస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజ రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. కామ్రేడ్ చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని అబ్దుల్లా పూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు విచ్చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అన్నారు. భూస్వాములకు దొరలకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ నిరంతరం పోరాటం చేశారని ఆ తీరవనిత పోరాటాన్ని మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

అగ్రకులాల స్త్రీలు దొరసానులు తమను కూడా దొర అని ఉత్పత్తి కులాల (బీసీ కులాల) చేత పిలిపించుకునే సంస్కృతికి చరమగీతం పాడిన వారిలో చాకలి ఐలమ్మ ముందు వరుసలో ఉన్నారన్నారు. తమను దొర అని పిలవని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి దగ్గరుండి అఘయిత్యం చేయించేవారని, ఈ భూమి నాది పండించిన పంట నాది తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు నా ప్రాణం పోయేక ఈ పంట భూమి మీరు దక్కించుకోగలరు,అంటూ మాటల్ని తూటాలుగా మలచుకొని దొరల గుండెల్లో బడబాగ్నిని రగిలించిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని,నేటి మహిళా లోకం ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె చూపిన మార్గంలో నడవాలి అన్నారు. నేడు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల కార్యక్రమాన్ని ట్యాంక్ బండ్ పై నిర్వహించడం జరుగుతుందని, కార్యక్రమానికి భారీ సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్,ప్రసాద్, చిర్రా శేఖర్, కేతరాజు నరసింహ, దావుల రాములు, వేషాల నరసింహ, రవి, పుల్లయ్య, పొన్నాల యాదగిరి, నిరంజన్, ఆవుల యాదగిరి, వినోద్ నాయక్, చాకలి నరసింహ, సైదులు ముదిరాజ్, నరేష్ భాను, మహిళా సమాఖ్య నాయకురాలు కాటి అరుణ, వట్టి నవనీత, లావణ్య, దేవమ్మ, చందన, సుజాత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ



**భద్రాచలం:** ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద కారణంగా భద్రాచలం వద్ద నీటి మట్టం బాగా పెరిగింది. మంగళవారం మధ్యాహ్నం 47 అడుగులు దాటి ప్రవహిస్తోంది. ఇది సోమవారం 26 అడుగుల మేరకే ఉండింది. నీటి మట్టం పెరుగుతుండడంతో అధికారులు రెండో హెచ్చరిక జారీ చేశారు. గోదావరి నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. ఇక శబరి, సీలేరు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో చింతూరు మండలంలోని అనేక గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. భద్రాచలం వద్ద నీటీ వేగం పెరుగుతోంది.

## గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలి : శ్రీనివాస్ చౌదరి

### వేలంపాటలో లడ్డును రూ. 92 వేలకు దక్కించు కున్న శ్రీనివాస్ చౌదరి, రజని దంపతులు..

### స్వామివారి వస్త్రాలు రూ. 22 వేలకు దక్కించుకున్న సీనియర్ జర్నలిస్ట్ నామాల శ్రీధర్ గౌడ్..



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**
గణనాథుడి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని శ్రీనివాస్ చౌదరి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ బిఎంఆర్ రెసిడెన్సి అపార్ట్మెంట్ లో నిర్వహించిన గణపతి లడ్డువేలం పాటలో అదే అపార్ట్మెంట్ కు చెందిన శ్రీనివాస్ చౌదరి రూ. 92 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. సోమవారం నిమజ్జనం సందర్భంగా జరిగిన లడ్డు వేలంపాటలో శ్రీనివాస్ చౌదరి, రజిని దంపతులు, కూతురు వికాసిని, కుమారుడు ముకుంద్ చౌదరి పాల్గొని లడ్డూను కైవసం చేసుకున్నారు. అదేవిధంగా స్వామివారి వస్త్రాలు నామాల శ్రీధర్ గౌడ్ రూ. 22 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చౌదరి మాట్లాడుతూ మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు అందుకున్న వినాయకుడి లడ్డును కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారి కుటుంబాలకు ఆ గణనాథుని ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటాయని, వినాయకుడి కృపతో అష్ట ఐశ్వర్యాలు, సుఖఃసంతోషాలు కలగాలని కమిటీ తరపున కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఆర్ రెసిడెన్సి అధ్యక్షుడు మురారి రావు , మహేందర్ నాయక్, నాగరాజ్ యాదవ్, శివప్రసాద్ శ్రీనాథ్, వాసు, సుమన్, విజయ్, చైతన్య కుమార్ రెడ్డి, శ్రీహరి, గోపి కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ చౌదరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

### నివాళులు అర్పించిన సమాచార హక్కు చట్టం కమిటీ సభ్యులు



**టైమ్స్ఆఫ్ వార్త- హైదరాబాద్ :**
చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్.బి నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..మెరిసే విప్లవ ధ్రువతార.. దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి. రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరమాత. ఆమే చాకలి ఐలమ్మ, అలియాస్ చిట్యాల ఐలమ్మ. సాయుధ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూపోరాటానికి నాంది పలికింది. దొరలు ఆక్రమించిన భూమిపై ప్రతిఘటించి విజయం సాధించింది. ఆమె ధీర చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందనీ ఐలమ్మను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించిన రామప్ప విద్యార్థినులు

**టైమ్స్ఆఫ్ వార్త-హనుమకొండ:**





హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ అండర్(18) విభాగంలో రామప్ప జూనియర్ కళాశాల కు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పి.సంధ్య పరుగు పందెం (అథ్లెటిక్స్) 800 మీటర్ల విభాగంలో మొదటి స్థానాన్ని, ఐశ్వర్య 3వ స్థానంలో నిలిచారు. అలాగే జావెలిన్ త్రో విభాగంలో మొదటి సంవత్సరానికి చెందిన శ్లేష మొదటి స్థానం, స్ఫూర్తి రెండవ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ సంధర్భంగా కళాశాల డైరెక్టర్ ఐలి కర్నా కర్ గౌడ్ విద్యార్థినులను అభినందించి అందు లో భాగంగా క్రీడా రంగంలో సరైన తర్ఫీదును ఇస్తూ, ప్రోత్సహిస్తున్న కమల్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జోనల్ మేనేజర్ పూర్ణచందర్, ఏ.ఓ. సతీష్ కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
07-09-2024
10

# వరద బాధితులకు అండగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం

**కొనసాగుతున్న తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం సేవా కార్యక్రమాలు**

**కే.ఎం.బి ఫౌండేషన్ సహకారంతో ఆహారం 5 లీటర్ల మంచి నీటి క్యాన్ లు పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అకస్మాత్తుగా వచ్చిన వరదలు అల్లకల్లోలం సృష్టించిన విజయవాడ నగరంలోని వైయస్సార్ కాలనీ, రాయనప్పాడు, పైడూరిపాడు గ్రామాలలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు, ఉపాధ్యక్షులు బోడపాటి సుబ్బారావు బృందం మంగళవారం పర్యటించారు. గత పది రోజులుగా వరద నీటిలో ఇబ్బంది పడుతున్న రాయనిపాడు,పైడూరిపాడు, వైయస్సార్ కాలనీ లలో రహదారులు కొన్నిచోట్ల ధ్వంసం అయ్యాయి, మరికొన్ని చోట్ల జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాకపోకలకు ఆటంకం కలిగించే ప్రాంతాల్లో తెలుగు జర్నలిస్టులు పర్యటించారు. అక్కడ నివాసితులను కలిసి, వారు ఎదుర్కొంటున్న సమస్యల



ను అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య ఎక్కువగా ఎదుర్కొంటున్నట్లు చాలామంది బాధితులు చెబుతున్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమవంతు సాయం చేస్తున్నా ప్రకృతి విలయానికి ప్రజలకు జరిగిన నష్టం ఎవరూ తీర్చలేనిది.ఆహారం 5 లీటర్ల వాటర్ క్యాన్లు అందజేశారు. వరదలో చిక్కుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం గత వారం రోజులుగా ఆహారం,మంచినీరు అందిస్తూ తమ దాతృత్వాన్ని చాటుకుంటోంది.ఈ క్రమంలో మంగళవారం పెదకాకాని కే ఎం బి ఫౌండేషన్ సహకారంతో 5లీటర్ల మంచి నీటి క్యాను లు, భోజనం అందజేయడం జరిగింది. కే ఎం బి ఫౌండేషన్ ప్రతినిధులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వరద బాధితులకు సేవలు అందించి తమ ఉదారతను చాటు కున్నారు. వరద బాధిత ప్రాంతాలను, బాధితులను స్వయంగా చూసిన తమకు ఎంతో బాధ కలిగిందని, కష్టాలలో ఉన్న సాటి మనుషులకు సేవ చేయడం గర్వంగా అనిపించిందని, అవకాశం ఉన్నంత వరకు తమ వంతు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ (పిఏసి)గా నియమితులైన గాంధీకి అభినందనల వెల్లువ

**శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పిఏసి)గా నియమితులైన శుభ సందర్భంగా శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, జిల్లా గణేష్, కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, మోజెస్, లలన్, తదితరులు పాల్గొన్నారు....

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

**భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ : కృష్ణా రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ ధోబీ ఘాట్ లో గల వారి విగ్రహానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ , పగడాల బాబు రావు తో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని, రజాకార్లను తరిమికొట్టి తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసిందని, ఆమె పోరాట స్ఫూర్తిని నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, జిల్లా గోపాల్, నోముల సుందర్, శంకర్, యాదగిరి , స్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోక్సో కేసులో నిందితుడికి శిక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికను ప్రేమ పేరుతో నమ్మించి అపహరించి మాయమాటలతో మభ్యపెట్టి లైంగిక దాడికి పాల్పడిన మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం గున్నేపల్లి గ్రామానికి చెందిన మిద్దపల్లి విక్రమ్ (25) కు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన ఫోక్సో చట్టం క్రింద రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ లోని ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయమూర్తి సదరు నిందితుడిని దోషిగా నిర్ధారించి ఐదేళ్ల జైలు శిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. బాధితురాలికి నష్టపరిహారంగా లక్ష రూపాయలు అందించారు.

## కేపిహెచ్‌బి కాలనీలో నూతన చర్చిని ప్రారంబించిన ఇంచార్జి బండి రమేష్

**కార్యక్రమం లో పాల్గొన్న జీవిఆర్, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్బి కాలనీ ఎల్ఐజి ఫ్లాట్స్ మూడో ఫేస్ వద్ద నూతనంగా నిర్మించిన చర్చి ప్రారంభోత్సవమునకు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చర్చి నిర్వాహకులు జాన్ భాస్కర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, తూము సంతోష్, దినేష్ కుమార్, శివ చౌదరి బచ్చుమల్లి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా కాళోజి జయంతోత్సవం

**తెలంగాణ ఉద్యమానికి మొదటి నుండి చివరి వరకు దిక్సూచి వలె పనిచేసారు..**

**ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలను ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం కాళోజీకి పూలమాలంకృతం చేశారు. ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం మాట్లాడుతూ... పద్మ విభూషణ్ ప్రజాకవి కాలోజి నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని, ఆంధ్ర వలస పాలకుల దోపిడిని, తన రచనల ద్వారా తెలంగాణ ప్రజానీకానికి తెలియజేసి , తెలంగాణ ఉద్యమానికి మొదటి నుండి చివరి వరకు దిక్సూచి వలె పనిచేసారు అన్నారు. తెలంగాణ యాస ,భాష లను అవహేళన చేసే వలసాంధ్రులను తన రచనల ద్వారా ఎండగట్టారని, తెలంగాణ ప్రాంతంలో పౌర హక్కుల ఉద్యమానికి ఊతమిచ్చి, అనేక ప్రజా సంఘాలతో కలిసి పని చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అలాంటి మహనీయుల వారి ఆలోచనలను, ఆశయాలను, విద్యార్థులు అవగాహన చేసుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ స్వాతి ,అధ్యాపకులు కుమార్, పర్వీన్ బేగం, రవి కిరణ్, చొప్పరి శ్రీనివాస్, రియాజ్, సురేందర్, సరిత, భార్గవి, నవీన్, బి.శ్రీను ,నాగేశ్వరరావు, సృజన, అఫ్రోజ్, శ్రవణ్ ,రమేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, కళావతి, సత్యనారాయణ లతోపాటుగా కళాశాల విద్యార్థి బృందం పాల్గొన్నారు...

## అగ్రిసెట్ ఫలితాలు విడుదల




**హైదరాబాద్:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించిన అగ్రిసెట్, అగ్రి ఇంజనీరింగ్ సెట్-2024 ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి అగ్రిసెట్, అగ్రీ ఇంజనీరింగ్ - 2024 ఫలితాలను విడుదల చేశారు. ఈ అగ్రిసెట్ ను గత నెల 24న నిర్వహించడం జరిగింది. అగ్రిసెట్ ఆగ్రీ ఇంజనీరింగ్ సెట్ లో అర్హత సాధించిన అభ్యర్థుల మెరిట్ జాబితాను రిజిస్ట్రార్ విడుదల చేశారు.

## అప్పులను పునర్వ్యవస్థీకరించాలి

(మొదటి పేజీ తరువాయి)..

ఫలితంగా ఇప్పుడు రాష్ట్ర ఆదాయంలో ఎక్కువ భాగాన్ని రుణాలను తిరిగి చెల్లించడానికే వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. రుణాలు, వడ్డీ చెల్లింపులను సక్రమంగా నిర్వహించకపోతే రాష్ట్ర పురోగతిపై ప్రభావం చూపే అవకాశం ఉందని వాపోయారు. ఈ నేపథ్యంలో రుణాల సమస్యను పరిష్కరించేం దుకు తమకు తగిన సహాయం, మద్దతు ఇవ్వాలని కోరారు. 'రుణాలను రీ-స్ట్రక్చర్ చేయండి, లేదంటే అదనపు ఆర్థిక సహాయాన్ని అందించండి' అని సీఎం ఈ సందర్భంగా ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు పంపిణీ చేసే నిధుల వాటాను 41 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. అన్ని రాష్ట్రాల తరపున ఈ డిమాండ్‌ను ఆర్థిక సంఘం ముందు ఉంచుతున్నామని ఆయన తెలి పారు. దీన్ని నెరవేర్చితే%ా% దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలనే ప్రధాని మోడీ లక్ష్య సాధనకు తాము సంపూర్ణంగా సహకరిస్తా మని తెలిపారు. తెలంగాణను తమ ప్రభుత్వం ఒక ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతుందని చెప్పారు. తెలంగాణకు తగినంత సహాయమందించండి, దేశాన్ని ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడంలో మా వంతు బాధ్యతను నేరవేరుస్తామని ఆయన భరోసానిచ్చారు. ఫిస్కల్ ఫెడరలిజం బలోపేతానికి వీలుగా ఆర్థిక స్ణంఘం, తెలంగాణకు తగిన మద్దతునివ్వాలని కోరా రు. రాష్ట్రం, తమ ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్ల ను అధిగమించేందుకు ఆ సంఘం సిఫారసులు ఉప యోగపడతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

## పీఏసీ చైర్మన్..ప్రతిపక్ష ఎమ్మెల్యేనే

(మొదటి పేజీ తరువాయి)..



అనర్హత పిటిషన్లపై కాలపరిమితితో నిర్ణయాలు తీసుకోవాలని పదో షెడ్యూల్‌లో ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. చట్టసభలను న్యాయస్థానాలు ఎంతవరకు ఆదేశించవచ్చన్న దానిపై తర్జనభర్జన నడుస్తోందని పేర్కొన్నారు. ప్రజలు కోరుకున్న విధంగా ఉన్న తమపాలనను చూసి విపక్ష ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరతామంటే తామూ వద్దనబోమని చెప్పారు. ఇక సీపీఐ.. ఇండియా కూటమిలో భాగస్వామి అని, వారు తమతోనే ఉ న్నారని తాము భావిస్తున్నట్లు తెలిపారు. భేధాభిప్రాయాలు సృష్టించడానికి బీజేపీ, బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించబోవన్నారు.

**నేను ప్రతిపక్షంలోనే ఉన్నా: అరికెపూడి**

'నేను కాంగ్రెసలో చేరలేదు. పతిపక్షంలోనే ఉన్నా ను' పీఏసీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ) చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. తాను కాంగ్రెస్ కండువా కప్పుకోలేదని వెల్లడించారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డి కప్పింది కాంగ్రెస్ కండువ కాదని, ఆలయానికి సంబంధించిన శాలువా అని చెప్పారు. అరికెపూడికి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడంపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు. కాగా, పీఏసీ చైర్మన్ గాంధీ మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# పోచంపల్లి హ్యాండ్లూం పార్క్.. వైఎస్ఆర్ ప్రారంభం.. రేవంత్ రెడ్డి తరలింపునకు యత్నాలు?

(మొదటి పేజీ తరువాయి)..

చేయబోతున్నట్లు ప్రకటించటంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి మహేందర్ రెడ్డి భువనిగిరిలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని వేలాది మంది నేతన్నలు మరమగ్గాలపై అహర్నిశలు కష్టపడుతూ జీవిస్తున్న వారి సంక్షేమం కోసం పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ నుగతంలో ఏర్పాటు చేస్తే ఇప్పుడేమో ప్రభుత్వ జారీ చేసిన జీవోలో పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కును కనుముక్కలలోనే ఉంటుందని చెబుతూనే, శంషాబాద్ మండలం ముచింతలకు తరలించడం జరుగుతుందని చేసిన ముఖ్యమంత్రి ప్రకటనలో అంతర్యాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. 2008లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన హ్యాండ్లూమ్ పార్క్ ప్రారంభోత్సవ సభలో ప్రస్తుత రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, అప్పటి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అప్పటి భువనగిరి ఎమ్మెల్యే ఎలిమినేటి ఉ మాదిరెడ్డి, ఆర్ దామోదర్ రెడ్డి అప్పటి నల్గొండ జిల్లా కాంగ్రెస్ నేతలు పోచంపల్లి పార్క్ ప్రారంభోత్సవ సభలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఇటువంటి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న విధంగా కనుముక్కల గ్రామ పరిధిలో కలిగి ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క లోనే కొనసాగించాలని లేనియెడల దొంగ దారిన ఈ విశ్వవిద్యాలయాన్ని శంషాబాద్ మండలం ముచ్చింతల గ్రామానికి తరలిస్తే ప్రజా ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రాజకీయంగా ఎదిగిన కోమటిరెడ్డి బ్రదర్స్ తో పాటు భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కుటుంబం అనిల్ కుమార్ రెడ్డిలో చేనేత కుటుంబాల సంక్షేమం కోరుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబోయే ఐ ఐ హెచ్ టీ నీ పోచంపల్లి నుండి తరలి పోకుండా చూడాలని వారు తీసుకునే ప్రతి నిర్ణయానికి తమ మద్దతు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డిలు వివరించారు. 26 ఎకరాల ప్రభుత్వ భూమిలో కలిగి అన్ని పవనాల




సదుపాయాలు కలిగి ఉన్న పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్క్ భవనాలలో నే యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రితో మాట్లాడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలతో వారు కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు అన్యాయం జరిగితే సహించేది లేదని వారు హెచ్చరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066